నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 9-8-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:31 సంచిక:6 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికీ అందం

తరుభూమి నాగసాకిని
మరుభూమిగ మార్చినట్టి మనుజాధములన్
తరతరములు ద్వేషించగ
జరిపించగవలయు నాగసాకి దినంబున్

(ఆగష్టు 9 ప్రపంచ నాగసాకి దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

ప్రత్యక్షమో పరోక్షమో
పిడికిలైతే లేచింది
బంగ్లాలో రాజ్యమార్పు
పరిణామం వీచింది
అసంతృప్తి విస్ఫోటన
అధినేతలకు హెచ్చరిక
ప్రజలకు ఇబ్బందికర
పాలనుంటే నిలువరిక

-వేల్పుల నారాయణ
9440433475

రేవంత్ పర్యటనలో కొనసాగుతున్న పెట్టుబడుల ప్రవాహం..

-వివింట్ ఫార్మా రూ. 400 కోట్ల పెట్టుబడి
-తెలంగాణ జీనోమ్ వ్యాలీలో ఇంజెక్టబుల్స్ కేంద్రం
-వేయి మందికి ఉద్యోగ అవకాశాలు..
-హైదరాబాద్ లో చార్లెస్ స్క్వాబ్ కంపెనీ
-అభివృద్ధి సెంటర్ ఏర్పాటుకు అంగీకారం

హైదరాబాద్, ఆగష్టు 8: తెలంగాణలో పెట్టుబడులకు పేరొందిన కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో

అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి వివింట్ ఫార్మా కంపెనీ నేడు ముందుకొచ్చింది. రూ. 400 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే ఈ కంపెనీ దాదాపు వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ , ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని ప్రతినిధి బృందం వివింట్ కంపెనీ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల అనంతరం పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం జీనోమ్ వ్యాలీలో వివింట్ కంపెనీ ఆర్ అండ్ డీ కేంద్రం ఉంది. సుమారు రూ. 70 కోట్లతో నెలకొల్పిన ఈ సదుపాయాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించేందుకు కంపెనీ ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా హైదరాబాద్ లో తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది.

జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింట్ ఫార్మా ముందుకు రావటంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. తెలంగాణలో అన్ని పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని, జీనోమ్ వ్యాలీ ఔషధ కంపెనీలను తప్పకుండా ఆకర్షిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

ఛార్లెస్ స్క్వాబ్ టెక్నాలజీ డెవెలప్‌మెంట్ సెంటర్

ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్క్వాబ్ కంపెనీ హైదరాబాద్ లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. భారత్లోనే ఈ కంపెనీ నెలకొల్పే మొదటి సెంటర్ ఇదే కావటం విశేషం.

డల్లాస్ లో ముఖ్యమంత్రి , మంత్రి శ్రీధర్ బాబు లు ఛార్లెస్ స్క్వాబ్ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు డెన్నిస్ హోవార్డ్ , రామ బొక్కా రథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవెలప్?మెంట్? సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని రేవంత్ రెడ్డి ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛార్లెస్ స్క్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరా బాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది.

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం గడువు పొడిగింపు.. సీఎండీ ఎన్.బలరామ్

హైదరాబాద్, ఆగష్టు 8: సింగరేణి కాలరీస్ సామాజిక బాధ్యతతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం గడువును ఈనెల 12 తేదీ వరకు పొడిగించినట్లు సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువత సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధిస్తే సింగరేణి తరఫున రూ.లక్ష ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా గత నెల 20వ తేదీన ఈ పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 6వ తేదీ వరకు గడువు విధించడం జరిగింది. అయితే గడువు పొడగించాల్సిందిగా అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈనెల 12వ తేదీ వరకు పెంచినట్లు ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు scclmines.com ను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి, ఆగస్టు 8: సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తనిఖీ చేశారు. రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిలతో కలసి నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు.

అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో మాట్లాడిన మంత్రి దామోదర రాజనర్సింహ ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నాయా అని ఆసుపత్రి రోగులను అగిడి తెలుకున్నారు.. ఆసుపత్రిలో సేవలపై అరా తీశారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలిస్తూ మెడికల్ కళాశాల ఆవరణలో నూతన భవనాల నిర్మాణ పనులు ఎందుకు ఆలస్యమవుతున్నాయి. పనుల ఆలస్యంపై అధికారులను నిలదీశారు. ప్రభుత్వ నిధులు ఉన్నాయి కదా.. ఎందుకు ఇంత ఆలస్యం పని చెయ్య లేకపోతే వెళ్లిపోండి అని ఆర్ అండ్ బి ఈఈ రాంబాబును మంత్రి దామోదర రాజానరసింహ సీరియస్ అయ్యారు.

ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 8: తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు సభ్యులు భద్రాద్రి జిల్లా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ 141వ, 81వ బెటాలియన్ల అధికారుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు(ఓజీనీతిబబిబ నాబీతీతీవనిటవతీ). ఈ వివరాలను భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజు గురువారం కొత్తగూడెంలో వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ శబరి ఏరియా కమిటీ సభ్యుడు వెట్టి లక్ష్మయ్య అలియాస్ కల్లు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మావోయిస్టు పార్టీ గొల్లపల్లి లోకల్ ఏరియా స్క్వాడ్ (ఎల్‌వోఎస్) సభ్యుడు మల్లం దేవా పోలీసుల ఎదుట లొంగిపోయారు. చర్ల మండలం కిష్టారంపాడు గ్రామానికి చెందిన లక్ష్మయ్య 2021లో చర్ల-శబరి ఏరియా కమిటీ మిలీషియా కమాండర్ వెట్టి దేవా అలియాస్ బాలు వద్ద మిలిషియా సభ్యుడిగా చేరాడు.

అతడి వద్దే ఉంటూ పార్టీకి నిత్యావసర సరుకులు, పార్టీ ఆదేశించిన పనులు చేస్తూ 2022 అక్టోబర్‌లో దళ సభ్యుడిగా పదోన్నతి పొందాడు. కొన్ని రోజులు భద్రాద్రి కొత్తగూడెం ? అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ సభ్యుడు ఆజాద్‌కు గార్డుగా పనిచేశాడు. అనంతరం కొన్ని రోజులకు చర్ల ప్లాటూన్‌లో దళ సభ్యుడిగా పని చేసి.. 2023లో శబరి ఏరియా కమిటీకి బదిలీ అయ్యాడు. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లా గొల్లపల్లి గ్రామానికి చెందిన మల్లం దేవా 2007 నుంచి 2015 వరకు మావోయిస్టు పార్టీకి చెందిన బాలల సంఘంలో పనిచేశాడు.

అదే సంవత్సరంలో గొల్లపల్లి ఎల్‌వోఎస్ కమాండర్ మడకం ఉంగల్ అలియాస్ ఎర్రాల్ వద్ద సభ్యుడిగా చేరి.. 2017లో మిలీషియా కమాండర్‌గా పదోన్నతి పొందాడు. 2020లో దళ సభ్యుడిగా పదోన్నతి పొంది ఇప్పటి వరకు గొల్లపల్లి దళ సభ్యుడిగా పనిచేశాడు. గొల్లపల్లి ఎల్‌వోఎస్ కమాండర్ ఎర్ర దాదా (డీవీసీ) మరణానం తరం అతడి స్థానంలో దేవా ఇన్‌చార్జిగా పనిచేశాడు. భద్రాద్రి పోలీసులు ఏర్పాటు చేసిన 'ఆపరేషన్ చేయూత'లో పలు కుటుంబాల వారు అవగాహన పొందున్నారు. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న తమ వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే లక్ష్మయ్య, దేవాలు సత్రపర్తన కలిగి జనజీవన స్రవంతిలో కలిసేందుకు వచ్చి స్వచ్ఛందంగా లొంగిపోయారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 హెల్ప్ లైన్ నంబర్ : భట్టి విక్రమార్క

హైదరాబాద్, ఆగష్టు 8: హైదరాబాద్ మహానగరంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 హెల్ప్ లైన్ నంబర్‌తో పాటు పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. సమావేశం ముగిసిన అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.

ఫార్మా, బయోటెక్, ఇతర సర్వీస్ రంగాల్లో హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి మల్టీ నేషనల్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ నగరంలో వినియోగదారులందరికీ నాణ్యతతో కూడిన విద్యుత్‌ను సరఫరా చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు ఎక్కడా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారుల సేవల కోసం ఏర్పాటు చేసిన 1912 హెల్ప్ లైన్‌కు విస్తృత ప్రచారం కల్పించనున్నట్లు తెలిపారు. 108 తరహాలో విద్యుత్ సంస్థ హెల్ప్ లైన్ సేవలను విస్తృతం చేస్తామన్నారు. గాలి పీల్చుకోవడం ఒక నిమిషం ఆగిపోతే ఎంత ప్రమాదమో విద్యుత్తు స్తంభిస్తే అంతే ప్రమాదంగా ప్రజలు భావిస్తున్నారని.. మారిన కాలానికి అనుగుణంగా విద్యుత్ సిబ్బంది సేవలు పెరగాలని డిప్యూటీ సీఎం సూచించారు.

విద్యుత్ శాఖ సేవా దృక్పథంతో పనిచేస్తుంది.. సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పని చేస్తున్నామనే భావన ఉద్యోగుల్లో ఉండాలి. ఆ భావన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మాకు బేషజాలు లేవు.. ఎంత చిన్నవారు సమస్యలు చెప్పిన వినడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పదోన్నతులు బదిలీలకు సంబంధించిన కార్యాచరణ వెంటనే చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించామని భట్టి విక్రమార్క తెలిపారు.

నిరసనల మధ్య లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లు

న్యూఢిల్లీ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: కేంద్ర ప్రభుత్వం నేడు లోక్ సభలో వక్ఫ్(సవరణ) బిల్లును నిరసనల మధ్య ప్రవేశపెట్టింది. ఈ బిల్లు 1995 చట్టంలో గణనీయమైన మార్పులకు తావిచ్చింది. వక్ఫ్ బోర్డులో మహిళలను చేర్చింది. వక్ఫ్ ఆస్తి ప్రకటించడానికి ముందు భూమి వెరిఫికేషన్ తప్పనిసరి చేసింది. కాగా ముస్లిం పర్సనల్ లా బోర్డ్(ఏఐఎంపిఎల్ బి) దీనిని సమ్మతించబోమని ప్రకటించింది. 'ఇండియా' కూటమికి చెందిన పార్టీలు కూడా వక్ఫ్ చట్టంలో మార్పులను వ్యతిరేకించాయి. ఈ కొత్త బిల్లు ప్రకారం 'జిల్లా కలెక్టర్లకు' కొన్ని అధికారాలను కల్పించారు. దాని ప్రకారం వక్ఫ్ చట్టం కు సంబంధించిన వివాదాలను పరిష్కరించే అధికారాలు కలెక్టరుకు కల్పించారు. ముసాయిదా బిల్లు లో 'వక్ఫ్' పదాన్ని 'యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్ మెంట్, ఎంపవర్ మెంట్, ఎఫిసియన్సీ అండ్ డెవలప్ మెంట్' అని మార్చారు. ఇదిలావుండగా వక్ఫ్ చట్టం 1995లో మార్పులు చేసిన సవరణ బిల్లును ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెడితే దానిని వ్యతిరేకిస్తామని అనేక ప్రతిపక్ష పార్టీలు తెలిపాయి.

పశ్చిమ బెంగాల్ మాజీ సిఎం బుద్ధదేవ్ భట్టాచార్య కన్నుమూత

కోల్‌కతా ఆగష్టు 8)ఎక్స్ ప్రెస్ న్యూస్) ;: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య గురువారం ఉదయం కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, న్యూమోనియాతో బాధపడుతూ ఇవాళ తుదిశ్వాస విడిచారు. 2000 నుంచి 2011 వరకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. సిపిఎం పార్టీలో పొలిట్ బ్యూరో సభ్యుడిగా పని చేశారు. జ్యోతిబసు మంత్రవర్గంలో మంత్రిగా పని చేసి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. 1944 మార్చి బెంగాల్ ప్రెసిడెన్సీలో బుద్ధదేవ్ జన్మించారు. సిపిఎం పార్టీలో రాకముందు స్కూల్లో టీచర్ గా పని చేశారు. ఆయనకు భార్య మీరా, కుమారుడు సుచేతన్ ఉన్నారు.

నిరవధికంగా మూతపడ్డ భారత వీసా అప్లికేషన్ సెంటర్లు

న్యూఢిల్లీ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: బంగ్లాదేశ్ లో తాత్కాలిక ప్రభుత్వం నేడు ఏర్పాటు కానున్నది. కాగా ఈ నేపథ్యంలో భారత వీసా అప్లికేషన్ సెంటర్లను నిరవధికంగా మూసేస్తున్నట్లు ప్రకటించారు. అక్కడ కొన్ని వారాలుగా జరుగుతున్న విద్యార్థుల నిరసనకు ఆ దేశ ప్రధాని షేఖ్ హసీనా దేశం వదిలి పారిపోవలసి వచ్చింది. ఆమె ప్రస్తుతం ఇండియాలో ఆశ్రయం పొందారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ఆర్థికవేత్త ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో బంగ్లాదేశ్ గురువారం కొత్త తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. కొత్త ప్రభుత్వంతో అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఈరోజు రాత్రి 8 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్-ఉజ్-జమాన్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఢాకా ట్రిబ్యూన్ ప్రకారం, డాక్టర్ యూనస్ మధ్యాహ్నం 2:10 గంటలకు బంగ్లాదేశ్‌కు చేరుకుంటారని, 400 మందికి ఏర్పాట్లు చేశామని జమాన్ చెప్పారు. డాక్టర్ యూనస్ ప్రస్తుతం పారిస్‌లో ఉన్నారు, అక్కడ ఆయన వైద్య చికిత్స పొందుతున్నారు. మధ్యంతర ప్రభుత్వం యొక్క పరిమాణం గురించి, జవహన్ ఇలా తెలిపారు " ప్రారంభంలో ప్రభుత్వం దాదాపు 15 మంది సభ్యులను కలిగి ఉండవచ్చని నేను అనుకుంటున్నాను. అయితే, ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులు దానికి జోడించ బడవచ్చు".

కూలిపోయిన సుంకిశాల రిటెయినింగ్ వాల్

-నీట మునిగిన పంపుహౌస్.. తప్పిన పెను ప్రమాదం

హైదరాబాద్ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ 0;: నాగార్జున సాగర్ వద్ద సుంకిశాల రిటెయినింగ్ వాల్ కూలిపోయింది. కూలీలు షిఫ్టు మారే సమయంలో రిటెయినింగ్ వాల్ కూలిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఒక్కసారిగా రిటెయినింగ్ వాల్ కుప్పకూలడంతో సుంకిశాల పంపుహౌస్ నీట మునిగింది. ఇక్కడ మూడు షిఫ్టుల్లో వందల మంది కూలీలు పనిచేస్తుంటారు. సరిగ్గా కూలీలు షిఫ్టు మారే సమయంలో ఈ ప్రమాదం జరగడంతో అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లలేదు. ఆగస్ట్ ఒకటో తేదీన ఉదయం ఆరు గంటలకు ఈ ఘటన జరిగినప్పటికి జలమండలి అధికారులు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచినట్టు సమాచారం. సొరంగాన్ని పూర్తిస్థాయిలో ఓపెన్ చేయడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సొరంగాల్లోకి సాగర్ జలాలు రాకుండా ఉండేందుకు రక్షణగా రిటెయినింగ్ వాల్ నిర్మించారు. నాగార్జున సాగర్ జలాశయం డెడ్‌స్టోరీజీ చేరుకున్నప్పుడు హైదరాబాద్‌కు కృష్ణా జలాల తరలింపు కోసం సుంకిశాల పంప్‌హౌస్‌ను నిర్మించిన విషయం విధితమే. సుంకిశాల సొరంగాల్లోకి సాగర్ జలాలు రాకుండా ఉండేందుకు రిటెయినంగ్ వాల్ నిర్మించారు. నాగార్జునసాగర్‌కు లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో నీటిమట్టం కూడా భారీగా పెరిగిన విషయం తెలిసిందే.

అభ్యుదయ కవి ఎస్వీ సప్తతి ఉత్సవం

గ్రంథాల ఆవిష్కరణ

16.08.2024 సాయంత్రం 5.30 గం॥
తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం, నాంపల్లి, హైదరాబాద్

ముఖ్య అతిథి : గౌ॥ జూపల్లి కృష్ణారావు గారు
(తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖల మంత్రివర్యులు)

విశిష్ట అతిథి : గౌ॥ డా॥ బుర్రా వెంకటేశం గారు
(ముఖ్య కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ & బి.సి. వెల్ఫేర్)

అధ్యక్షత : గౌ॥ ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల గారు
(చైర్‌పర్సన్, సంగీత, నాటక అకాడమీ)

గౌరవ అతిథి : శ్రీ జింబో గారు
(డైరెక్టర్, తెలంగాణ జుడిషియల్ అకాడమీ)

ఆత్మీయ అతిథులు : శ్రీ గుడిపాటి గారు
సంపాదకులు: 'పాలపిట్ట'మాస పత్రిక)
శ్రీ బైస దేవదాసు గారు
(సంపాదకులు: 'నేటినిజం' దినపత్రిక)
శ్రీ శ్రీధర్ గారు
(ప్రముఖ కార్టూనిస్టు)

అందరికీ ఇదే మా ఆహ్వానం

తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం
&
ఎస్వీ స్నేహితులు, శిష్యులు

అణు బాంబు విస్ఫోటనాలతో శవాల దిబ్బలే మిగులుతాయి !

(09 ఆగష్టు "నాగసాకి దినం" సందర్భంగా)

నేటికి 79 ఏండ్ల క్రితం జపాన్‌కు చెందిన హిరోషిమా, నాగసాకి పట్టణాలపై ప్రపంచ చరిత్రలోనే తొలి సారి జరిగిన అణుబాంబుల విధ్వంసాగ్నిలో లక్షల మంది పౌరుల ప్రాణాలతో పాటు అపార ఆస్తి నష్టం కూడా జరిగిన మహావిషాదకర ఘటనగా ప్రపంచ చరిత్రలో రక్తాక్షరాలతో లిఖించబడింది. 06 ఆగష్టు 1945న హిరోషిమా నగరంపై 'టిటిల్ బాయ్' అనే బాంబు, 09 ఆగష్టు 1945న నాగసాకి నగరంపై 'ఫ్యాట్ మ్యాన్' అనే బాంబు విస్ఫోటనాల్లో అపార ఆస్తి ప్రాణ నష్టాలు జరిగిన తర్వాత 14 ఆగష్టు 1945న జపాన్ లొంగిపోవడంతో రెండవ ప్రపంచ యుద్ధం ఆగి పోయింది. హిరోషిమాపై యురేనియం అణు విస్ఫోటనంలో దాదాపు 1.66 లక్షలు మరణించగా, నాగసాకిపై ప్లుటోనియం అణు బాంబు విధ్వంసంలో 80,000ల వరకు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతిలో ముంచిన తీరని విషాదకర ఘటనలుగా నిలిచి పోయాయి. ఈ రెండు బాంబు విస్ఫోటనాల్లో దాదాపు 2.46 లక్షల మంది పౌరులు చనిపోవడం, లక్షలు దీర్ఘకాలం పాటు అనారోగ్యాల పాలుకావడం అత్యంత విచారకరం.

అణు శక్తి మిగిల్చిన శవాల దిబ్బలు:

దక్షిణ జపాన్‌లోని ప్రధాన ఓడరేవుగా పేరుగాంచిన నాగసాకి నగరం మందుగుండు సామాగ్రి, నావలు, మిలటరీ ఉపకరణాలు, ఇతర యుద్ధ సామాగ్రిని తయారు చేసే పారిశ్రామిక కేంద్రంగా గుర్తింపు పొందింది. నాగసాకి నగర జనాభాలో 90 శాతం జనులు పరిశ్రమల్లో పని చేసే శ్రామిక వర్గాలకు చెందిన వారుగా గుర్తించాలి. 2.63 లక్షల జనాభా కలిగిన నాగసాకి నగరంలో బాంబు పేలిన ఫలితంగా కనీసం 80,000 మంది శవాల దిబ్బలుగా ప్రాణాలు కోల్పోగా, ఇతరులు తీవ్రంగా గాయపడ్డారు. కేవలం 10 శాతం జనాభా మాత్రమే బాంబు ప్రభావానికి దూరంగా ఉండి ప్రాణాలు కాపాడుకోవడం జరిగింది. అణు విస్ఫోటనం తర్వాత ఏర్పడిన రేడియేషన్, విషవాయువుల ప్రభావంతో హిరోషిమా/నాగసాకి నగరాల జపనీయులు దీర్ఘకాలం పాటు తీవ్ర మానసిక వేదనలు, వర్ణనాతీత బాధలను అనుభవించారు. ఈ అణు దుర్ఘటనలు కళ్ళ ముందు జరిగిన ఘోర మారణహోమంగా అభివర్ణించబడినవి. అణు బాంబుల విస్ఫోటనంతో క్షణాల్లో ప్రాణ ఆస్తి నష్టాలతో పాటు దీర్ఘకాలం పాటు విషవాయువులు, వికిరణాల ప్రభావంతో జీవించడం ఓ దుర్భర అనుభవం. అపార అణుశక్తిని విధ్వంసానికి వాడకుండా మానవాళి శాంతి సంక్షేమాలకు వినియోగించాలనే ప్రచారాలను పెంచాల్సి ఉంది. అణు బాంబుల వినియోగానికి నిషేధం విధించాలని, ప్రయోగించిన దేశాన్ని ప్రపంచ దేశాలు బహిష్కరించాలని ఉద్యమిద్దాం, విశ్వ శాంతి కపోతాన్ని స్వేచ్ఛగా ఎగరనిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనాన్ని అమలు చేయాలి

మహబూబాబాద్, ఆగష్టు 8: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్దవంగర మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి,పర్మినెంట్ చేసి కనీస వేతనాన్ని అమలు చేయాలని అన్నారు.కారోబార్లను,బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుమారస్వామి ఉపాధ్యక్షుడు చేత పరశురాములు కోశాధికారి కోట శ్రీకాంత్, మధుకర్, లక్ష్మణ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సిద్ధరామయ్యతో పవన్ కల్యాణ్ భేటి

నేడు బెంగుళూరు వెళ్లిన ఉప ముఖ్యమంత్రి
–కర్నాటక ముఖ్యమంత్రితో సమావేశం
–అప్యాయంగా పలకరించిన సిద్దరామయ్య
–రాజకీయాలపై మాటామంతి
–ఏనుగుల బెడదపై పవన్ చర్చలు
–కుంకీ ఏనుగులను ఎపికి పంపాలని అభ్యర్ధన

బెంగళూరు, ఆగష్టు 8: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో బెంగళూరులో సమావేశమయ్యారు. ఎపీలోని పార్వతీ పురం, చిత్తూరు జిల్లాలో గ్రామాలలోకి ప్రవేశిస్తున్న చొరబడుతున్న ఏనుగులను ఆరికట్టే చర్యల నేపథ్యంలో పవన్ నేడు ఆ రాష్ట్ర అటవీ శాఖ మంత్రితో చర్చల కోసం నేడు అమరావతి నుంచి బెంగుళూరు వెళ్లారు.. ముందుగా పవన్ ముఖ్యమంత్రి

సిద్దరామయ్య నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.. అక్కడికి చేరుకున్న పవన్ ను ఆప్యాయంగా లొనికి ఆహ్వానించారు సిద్దరామయ్య.. ఇరువురు కొంత సేపు రాజకీయాలపై చర్చించారు.. అనంతరం ఏనుగులు సమస్యలను ప్రస్తావించారు పవన్.. దీనిపై అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బీ ఖండ్రేతో చర్చించలసిందిగా కోరార.

అనంతరం పవన్ మంత్రి ఈశ్వర్ తో భేటి అయ్యారు. చిత్తూరు జిల్లా పరిధిలో, పార్వతీపురం ప్రాంతంలోను ఏనుగులు గ్రామాల్లోకి వస్తూ పంటలు నాశనం చేస్తున్నాయని, అలాగే, స్థానికులకు ఏనుగులు ప్రాణ హాని కలిగిస్తున్నాయి మంత్రి దృష్టికి తెచ్చారు.. ఆ ఏనుగులను తిరిగి అడవిలోకి తరిమేందుకు కుంకీ ఏనుగులు అవసరమవుతాయన్నారు. కర్ణాటకలో కుంకీ ఏనుగులు ఉండడంతో కొన్నింటిని తమ రాష్ట్రానికి పంపాలని కర్ణాటక అటవీ శాఖ మంత్రిని పవన్ కల్యాణ్ కోరారు.

కుంకి ఏనుగుల మనుగడతో పాటు వాటి జీవన విధానంలో మార్పుపై పవన్ కూడా ఆయనతో చర్చించారు. అలాగే, ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడానికి ఇరు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో పని చేసేలా కార్యాచరణ రూపొందించుకునే అంశంపై కూడా పవన్ కల్యాణ్ సుదీర్ఘ చర్చలు జరిపారు..

2024-25 జులై చివరికి 2.60 లక్షల టన్నుల ఉల్లి ఎగుమతి

న్యూఢిల్లీ, ఆగష్టు 8: కేంద్ర ప్రభుత్వం 4 మే 2024 నుండి ఉల్లిపై ఎగుమతి నిషేధాన్ని ఎత్తివేసింది. కనీస ఎగుమతి ధర మిలియన్ టన్నులకు 550 డాలర్లు, 40 శాతం సుంకంతో ఎగుమతికి అనుమతించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 31 జూలై 2024 నాటికి మొత్తం 2.60 లక్షల టన్నుల ఉల్లి ఎగుమతి చేయడం జరిగింది. ధరల స్థిరీకరణ బఫర్ కోసం మహారాష్ట్ర నుంచి ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ ద్వారా 4.68 లక్షల టన్నుల ఉల్లిని కొనుగోలు చేసింది. గతేడాది (2023)తో పోలిస్తే ప్రస్తుత ఏడాది ఉల్లి రైతులు అధిక లాభాలు పొందారు. 2024 ఏప్రిల్ నుంచి జూలై మధ్య మహారాష్ట్రలో ఉల్లి సగటు నెలవారీ మండీ మోడల్ ధరలు క్వింటాలుకు రూ.1,230 నుంచి రూ.2,578 మధ్య ఉండగా, గత ఏడాది (2023) ఇదే కాలానికి క్వింటాలుకు రూ.693 నుంచి రూ.1,205 వరకు ఉన్నాయి. ప్రస్తుత సంవత్సరంలో బఫర్ కోసం ఉల్లి సగటు కొనుగోలు ధర క్వింటాలుకు రూ .2,833, ఇది గత సంవత్సరం క్వింటాలుకు రూ .1,724 కొనుగోలు ధరతో పోలిస్తే 64% ఎక్కువ.

మన దేశం ఉల్లి నికర ఎగుమతుల ద్వారా ఆదాయాన్ని ఆర్జిస్తుంది. గత మూడేళ్లలో భారత్ ఆర్జించిన నికర ఎగుమతుల విలువ 2021-22లో రూ.3,326.99 కోట్లు, 2022-23లో రూ.4,525.91 కోట్లు, 2023-24లో రూ.3,513.22 కోట్లుగా ఉంది.

కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ గత మూడేళ్లలో రాష్ట్రాలవారీగా ఉల్లి ఉత్పత్తి, వార్షిక గృహ వినియోగంపై గణాంకాలు, 2022-23 నివేదిక నుంచి లెక్కించిన ఉల్లి వార్షిక గృహ వినియోగానికి సంబంధించిన గణాంకాలు అనుబంధం-1లో ఉన్నాయి.

గత మూడేళ్లలో దేశాల వారీగా ఉల్లి ఎగుమతులు, దిగుమతుల వివరాలు అనుబంధం-2లో ఉన్నాయి.

విజయవంతంగా పూర్తి చేసిన హైదరాబాద్, సనత్ నగర్ లోని ఇఎస్ఐసి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

న్యూఢిల్లీ, ఆగష్టు 8: హైదరాబాద్ లోని సనత్ నగర్ లో ఉన్న ఇఎస్ఐసి లో ఒక రోగి, మరో ముగ్గురు రోగులను ప్రాణాపాయం నుంచి రక్షించారు. సనత్ నగర్ లోని ఇఎస్ఐసి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య విజ్ఞాన శాస్త్ర రంగంలోను, ఒక వ్యక్తి అవయవాలను మరో వ్యక్తి శరీరంలో అమర్చడంలోను ప్రతిష్టాత్మకమైన ఘనకార్యాన్ని సాధించింది. మంగళవారం (2024 ఆగస్టు 6న) ఈ ఆసుపత్రి లో మరణించిన ఒక వ్యక్తి శరీరంలో నుంచి అవయవాలను విజయవంతంగా వెలికితీసి వాటిని ఇతర వ్యక్తుల శరీరాల్లో అమర్చే ప్రక్రియను విజయవంతంగా ముగించింది. ఇది ఈ ఆసుపత్రిలో లభించే వైద్య చికిత్స సంబంధ సేవల సామర్థ్యాలలో గణనీయ పురోగతి ని, రోగుల ప్రాణరక్షణ లో సంస్థ నిబద్ధతను సూచిస్తోంది.

హైదరాబాద్, సనత్ నగర్ లోని ఇఎస్ఐసి ఆసుపత్రిలో 'బ్రెయిన్ డెడ్'గా ప్రకటించిన 45 ఏళ్ళ పురుషుడు అవయవ దాత. రోగి యొక్క అటెండెంట్ లతో డాక్టర్ శాంసన్ నాయకత్వంలోని నాడీ శస్త్ర చికిత్స వైద్యబృందం మాట్లాడి, పవిత్రమైన అవయవ దానాన్ని గురించి వారికి అర్థమయ్యేటట్లు చెప్పి వారిని ఒప్పించి, సదరు అవయవ దానానికి అవసరమైన సమ్మతిని పొందింది. ఇఎస్ఐసి కి అవయవాల కేటాయింపు 'జీవన్ దాన్' మాధ్యమం ద్వారా వీలైంది. ఒక మూత్రపిండాన్ని 50 ఏళ్ళ వయస్సు ఉన్న మహిళా రోగి స్వీకరించారు. ఇఎస్ఐసి లబ్ధిదారులలో ఆమె ఒకరు. ఆమె గత నాలుగు సంవత్సరాలుగా రక్తశుద్ధి చికిత్సను పొందుతున్నారు. మరొక మూత్రపిండంతో పాటు, కాలేయాన్ని ఉస్మానియా సార్వజనిక ఆసుపత్రికి కేటాయించగా అక్కడ మరో ఇద్దరు, దాత అవయవాల తాలూకు ప్రయోజనాన్ని స్వీకరించారు. ఫలితంగా వారికి కూడా ప్రాణదానం చేసినట్లు అయింది.

అవయవాలను స్వీకరించి, అమర్చే ప్రక్రియలో డాక్టర్ మధు, డాక్టర్ సందీప్ లు సహా వారి బృందాలు శ్రమించాయి. సనత్ నగర్ ఇఎస్ఐసి ఆసుపత్రిలో దాత శరీరం నుంచి అవయవాలను సేకరించే కార్యాన్ని చీఫ్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ లు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ పాండు రంగారావు లు పూర్తి చేశారు. అనస్థీషియా బృందానికి డాక్టర్ నాగార్జున, నెఫ్రాలజీ బృందానికి డాక్టర్ ధనలక్ష్మి లు నాయకత్వం వహించారు.

ఇఎస్ఐసి లో ఇప్పుడు మరొక దారి తెరచుకొందన్నమాట; 'జీవన్ దాన్' నుంచి ఇఎస్ఐసి తన వంతుగా అవయవాల కేటాయింపును ఇక పొంద గలుగుతుంది, తద్వారా మరింత మంది రోగులు వారికి తప్పనిసరైన అవయవాల అమరిక కు సిద్ధమై ఆరోగ్యప్రదమైన సాధారణ జీవనాన్ని గడిపేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ మేలు మలుపు ప్రక్రియను అత్యంత కచ్చితత్వంతో, శ్రద్ధతో నిర్వహించడమైంది. దీనిలో భాగంగా మృతుని శరీరంలో నుంచి మూత్రపిండాన్ని వేరు చేసి, తరువాత దానిని ఆ శరీర భాగం తప్పనిసరి అవసరమైన, బీమా సదుపాయాన్ని కలిగివున్న వ్యక్తి కి అమర్చారు. ఈ కార్యసాధన అవయవ దానాన్ని ప్రోత్సహించేందుకు, ఆ అవయవాలను ఇతర అవసరార్థులకు అమర్చడానికి ఆసుపత్రి చాటుకొంటున్న తన అంకితభావాన్ని స్పష్టం చేయడం ఒక్కటే కాకుండా, అత్యున్నత ప్రమాణాలతో కూడిన జటిల వైద్య చికిత్స ప్రక్రియలను నిర్వహించడంలో ఆసుపత్రికి ఉన్న శక్తియుక్తులను కూడా నిరూపించింది. మృత వ్యక్తి శరీరం నుంచి అవయవాల సేకరణ ప్రక్రియను వైద్యులు, పాలన యంత్రాంగం, నర్సులు, పారా- మెడికల్ సిబ్బంది ల మధ్య ప్రణాళికా కౌశలం, సమన్వయం ల కలబోత తో సంస్థలోనే (తిని-ష్ఠనీబీబవ) పూర్తి చేయగలిగారు. దీనికి అవసరమైన ఆధునిక మౌలిక సదుపాయాలు, అంకిత భావం కలిగిన వైద్య వృత్తి నిపుణుల ప్రావీణ్యం అవయవాల సేకరణ మొదలు పున:ప్రాప్తి (తీవబితీతివలజీశ్రీ) వరకు యావత్తు ప్రక్రియను అత్యంత సమర్థంగా, కరుణామయ దృష్టితో చేపట్టి కొలిక్కి తేవడమైంది.

ఆధునిక ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి, వినూత్న విధానాలతో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇఎస్ఐసి లబ్ధిదారులకు సేవలను మెరుగుపరచడానికి హైదరాబాద్, సనత్ నగర్ లోని ఇఎస్ఐసి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టుబడి ఉంది. ఈ ప్రక్రియను విజయవంతంగా అమలు చేయడంతో ఆసుపత్రి సామర్థ్యాలను పెంచుకొనే దిశలో, జనసముదాయానికి అత్యున్నత వైద్య సేవలను అందించడంలో తాను చేస్తున్న ప్రయత్నాలకు అద్దం పట్టినట్లు అవుతోంది.

తెలంగాణలో ప్రతి పౌరునికి నాణ్యతతో కూడిన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ ధ్యేయం

– సంగారెడ్డి జిల్లా కేంద్రంలో త్వరలో 500 పడకల ఆసుపత్రి కి శంఖు స్థాపన.
–వైద్య వృత్తి పవిత్ర మైనది.
–వైద్య వృత్తి కి న్యాయం చేయాలి .
–వైద్య వృత్తి లో బాధ్యత , జవాబు దారితనం కల్గి ఉండాలి.
–ఆరోగ్య రీత్యా సంగారెడ్డి గుండెకాయ లాంటిది.
–దవాఖానా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి .
–ప్రైవేటు దవాఖానా లు మెడికల్ చట్టాలను పాటించాలి .
–తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.

సంగారెడ్డి ఆగస్టు 08(నేటి నిజం ప్రతినిది) తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక చేశారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ వార్డును మంత్రి పరిశీలించారు . ఆసుపత్రిలో

శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని పరిశుభ్రత పాటించాలని ఆసుపత్రి సూపర్డెంట్ కోసం సూచించారు.

ఈ సందర్భంగా మెడిసిన్ స్టాక్ రూమ్ లో డయాలసిస్ సెంటర్ ని మంత్రి పరిశీలించారు.

నిర్మాణం లో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలించారు.ప్రభుత్వ మెడికల్ కళాశాల లో అధ్యాపకులతో మేడికో లతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాటాడుతూ.. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో త్వరలో 500 పడకల ఆసుపత్రి కి శంకుస్థాపన చేసుకుందామన్నారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైందని , దానిని బాధ్యత జవాబుదారితనంతో నిర్వర్తించాలన్నారు. రోగులతో సమిష్టిగా కలిసిపోతూ వైద్య వృత్తికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులకు సూచించారు.

తెలంగాణలో పేదవాని కి, జబ్బు పడ్డ ప్రతి పౌరునికి నాణ్యతతో కూడిన ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. సంగారెడ్డి చుట్టుపక్కల నుంచి వచ్చే నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యరీత్యా సంగారెడ్డి గుండెకాయ లాంటిదని అన్నారు.

దవాఖానా పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు దవాఖానాలు ఇష్టారాజ్యంగా వైద్యం చేయకుండా మెడికల్ చట్టాలను పాటించాలని సూచించారు. ల

జిల్లా హాస్పిటల్ లో అన్ని వరికరాలు యం త్రాలు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ దవాఖానా లో వైద్యం చేసుకోవాల న్నారు. ప్రభుత్వ దవఖానాలో అనుభవం గల వైద్యులు అందుబా టులో ఉంటారని తెలియజేశారు. డయాలసిస్ బెడ్లు పెంచాలని , రోగుల కు అన్ని రకాల సౌకర్యాలు కల్పించా లని అధికారులను ఆదేశించారు.

దవఖాన ఆవరణలో పెండింగ్ లో ఉన్న హాస్టల్ భవనాల ను,అసంపూర్తిగా ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , ట్రై నీ కలెక్టర్ మనోజ్ , టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గా రెడ్డి , మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి , ఆర్ డి ఓ వసంత కుమారి , డి ఏం ఈ డా ' ఎన్ .వాణి, జి జి హెచ్ సూపరెంటెం డెం ఓట్ డా ' అనిల్ , జి ఏం సి ప్రిన్సిపాల్ డా 'సుధా , డి ఏం డహెచ్ ఓ డా 'గాయత్రీ ,టి పి సి సి ప్రెసిడెంట్ జగ్గారెడ్డి , ప్రజాప్ర తినిధులు సంబంధిత అధికారులు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.

డెల్ టెక్నాలజీస్‌లో మాస్ లేఆఫ్స్

-12,500 మంది ఉద్యోగులపై వేటు

హైదరాబాద్ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఐటీ, టెక్నాలజీ రంగంలో మాస్ లేఆఫ్స్ ప్రకంపనలు కొనసాగుతున్నాయి. తాజాగా డెల్ టెక్నాలజీస్ గత 15 నెలల్లో రెండవ దశ లేఆఫ్స్‌ను ప్రకటించాయి. కంపెనీ ఉద్యోగుల్లో దాదాపు 10 శాతం మందిని ఏకంగా 12500 మందిని ఇంటి నుంచి తొలగించింది. ఏఐతో పాటు ఆధునిక ఐటీ సొల్యూషన్స్‌పై దృష్టి సారించే క్రమంలో ఉద్యోగులపై వేటు వేశాయి.కంపెనీ కార్యకలాపాల క్రమబద్ధీకరణ, భవిష్యత్ వృద్ధికి దారితీసే రంగాల్లో పెట్టుబడులు పెట్టే ఉద్దేశంతో ఉద్యోగుల సంఖ్యను డెల్ కుదించిందని చెబుతున్నారు. ఉద్యోగుల తొలగింపు నిర్ణయాన్ని డెల్ గ్లోబల్ సేల్స్, కస్టమర్ ఆపరేషన్స్ ప్రెసిడెంట్ బిల్ స్కానెల్, గ్లోబల్ చానెల్స్ చీఫ్ జాన్ బైర్న్ ఓ మెమో ద్వారా సమాచారం అందించారు.

భవిష్యత్ వృద్ధి కోసం ఈ బాధాకరమైన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వారు వెల్లడించారు.లేఆఫ్స్ గురించి హెచ్ఆర్ ఎగ్జిట్ మీటింగ్స్‌తో పాటు ముఖాముఖి భేటీల ద్వారా ఉద్యోగులకు తెలియచేశారు.

బాధిత ఉద్యోగులకు రెండు నెలల వేతనం, ఉద్యోగి పనిచేసిన ఏడాదికి ఒక వారం చొప్పున గరిష్టంగా 26 వారాల వరకూ వేతనాన్ని లెక్కగట్టి వరిహార ప్యాకేజ్ కింద చెల్లించనున్నారు. ఇక ఇటీవల ఉద్యోగుల బడ్జెట్ కుదించడం, ప్రాజెక్టులు రద్దు కావడంతో తదుపరి లేఆఫ్స్‌ను పలువురు ఉద్యోగులు అంచనా వేశారు.

విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో కూటమి అభ్యర్థులు మరో విజయం

అమరావతి ఆగష్టు 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్;: గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఎఓఅ) లో కూటమి అభ్యర్థులు మరో విజయం సాధించారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి సభ్యులు గెలుపొందారు. విశాఖలో భారీ మెజారిటి ఉన్నప్పటికీ వైసీపీ (జఅఖ) విజయం సాధించలేకపోయింది. 97 మంది కార్పొరేటర్లు ఉన్న జీవీఎంసీలో 10 వార్డులకు ఒకరు చొప్పున మొత్తం 10 మందిని స్టాండింగ్ కమిటీగా ఎన్నుకుంటారు. ఇందులో భాగంగా 10 స్థానాలను కూటమి కైవసం చేసుకోవడం వైసీపీకి తీరని షాక్ తగిలింది. జీవీఎంసీ స్టాండింగ్ ఎన్నికలకు ముందే వైసీపీకి చెందిన 12 మంది టీడీపీ, జనసేన వైపు వెళ్లారు. తాజాగా విశాఖకు చెందిన ఐదుగురు వైసీపీ కార్పొరేటర్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. ఆగస్టు 30న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు ఇక్కడ జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులే సుమారు 600 మంది పరకు ఉన్నారు. వీరి ఓటుతో సులభంగా ఎమ్మెల్సీ స్థానాన్ని గెలుచుకుంటామని వైసీపీ నాయకులు ధీమాలో ఉన్నప్పటికీ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఓటమి చెందడం ఆ పార్టీలోకలవరం మొదలైంది.విశాఖపట్నం మహానగరంలో మొత్తం నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈస్ట్, వెస్ట్, సౌత్, నార్త్ అసెంబ్లీ స్థానాలుండగా వీటిలో టీడీపీ, జనసేన , బీజేపీకి చెందిన ఎమ్మెల్యేలు విజయం సాధించారు. గతంలో వైసీపీకి గట్టి పట్టున్న స్థానాలను సైతం కూటమి సభ్యులు గెలుపొందారు..

భూత్పూర్‌లో పర్యటించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే..

మహబూబ్‌నగర్, ఆగష్టు 8: నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం పునరావాస కేంద్రాల పరిశీలనలో భాగంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో భూత్పూర్ ముంపు గ్రామంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఇవాళ మధ్యాహ్నం పర్యటించారు.

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి స్థానిక నాయకులు గ్రామంలోని వీధులన్నింటిని జిల్లా కలెక్టర్ కు చూయించి అక్కడి దుస్థితిని వివరించారు.

భూత్పూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయి కొన్ని సంవత్సరాలవుతున్నా నేటికీ ఈ గ్రామాన్ని పునరావాస కేంద్రంగా ప్రకటించకపోవడం ఇప్పుడు ఉంటున్న ఊరిలోకి రిజర్వాయర్ నీళ్ళు ఊట ఊరుతోంది.

తద్వారా గ్రామస్థులు కొత్త నివాసాలను నిర్మించుకోలేక, వీరి జీవన విధానం అస్తవ్యస్తంగా తయారైందని, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.

పునరావాసం ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు గ్రామస్థులు విన్నవించారు. భూత్పూర్ లో పర్యటించిన జిల్లా కలెక్టర్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పునరావాస కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పునరావాస కేంద్రాల పరిశీలన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశోక్, ఆర్డీఓ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, మాజీ జడ్పీటీసీ జి.లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్మయ్య గౌడ్, భీమ్ సేన్ రావు, రఘుపతి రెడ్డి, చెన్నయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో
మహాకవి సినారె కళాపీఠం
(సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ)
మహాకవి డా॥ సి.నారాయణ రెడ్డి గారి
౨౩వ జయంతి సందర్భంగా
సినారె సాహిత్య పురస్కారాల ప్రదానం

ముఖ్య అతిథి : డా॥ జిల్లేల చిన్నారెడ్డి గారు
తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు
సభాధ్యక్షులు : డా॥ నందిని సిధారెడ్డి గారు ప్రముఖకవి
తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు
విశిష్ట అతిథి : శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి గారు
శాసనసభ్యులు, ఇబ్రహీంపట్నం
ప్రత్యేక అతిథి : శ్రీ బైస దేవదాసు గారు
' నేటినిజం' దినపత్రిక సంపాదకులు
ఆత్మీయ అతిథులు : డా॥ గంటా జలంధర్ రెడ్డి గారు
అధ్యక్షులు, తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి
శ్రీ దాసరి దయానంద్ రెడ్డి గారు
ప్రముఖ సామాజ సేవకులు
శ్రీ కనుమను సునీల్ గారు
కౌన్సిలర్, (కమ్మగూడ) తుర్కయంజాల్ మున్సిపాలిటీ
కార్యక్రమ సమన్వయం : డా॥ పోరెడ్డి రంగయ్య గారు
అధ్యక్షులు, తేజ సాహిత్య సేవా సంస్థ

మహాకవి సినారె సాహిత్య పురస్కారాలు - 2024

జీవన సాఫల్య పురస్కార స్వీకర్త
డా॥ టి. గౌరీశంకర్ గారు, ప్రముఖ సాహితీవేత్త
పూర్వ రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం

సాహితీ పురస్కార గ్రహీతలు
డా॥ చీవెళ్ళ సీతాలక్ష్మి గారు
హైదరాబాద్
శ్రీ కన్నోజు లక్ష్మీకాంతం గారు
హైదరాబాద్
శ్రీ సంగెనేని రవీందర్ గారు
ముంబయి, మహరాష్ట్ర
శ్రీ వై.హెచ్.కె. మోహన్ రావు గారు
పిగుదురాళ్ళ, పల్నాడు, ఆంధ్రప్రదేశ్
శ్రీమతి సమ్మెట ఉమాదేవి గారు
ఖమ్మం
శ్రీ బూర్ల వెంకటేశ్వర్లు గారు
కరీంనగర్
శ్రీ బిల్ల మహేందర్ గారు
వరంగల్
డా॥ కాసర్ల నరేశ్ రావు గారు
నిజామాబాద్
శ్రీ ద్యావరి నరేందర్ రెడ్డి గారు
రంగారెడ్డి

ఏ.బి.ఆర్. కన్వెన్షన్ ఏ/సి బాంక్వెట్ హాల్
(ఎ.ఆర్.ఆర్. కాంప్లెక్స్) తుర్కయంజాల్ (సాగర్ రోడ్) హైదరాబాద్
తేది: 10-08-2024 (శనివారం) సమయం: ఉ॥ 10.00 గం॥లకు

ఆహ్వానించువారు
మల్లెకేడి రాములు, అధ్యక్షులు
మహాకవి సినారె కళాపీఠం సెల్: 8897726645

బొగ్గు ఉత్పత్తి పెంపుపై కేంద్రం దృష్టి

న్యూఢిల్లీ, ఆగష్టు 8: బొగ్గు దేశీయ ఉత్పత్తిని పెంచడం పై కేంద్రం దృష్టి సారిస్తోంది. 2023-24 లో దేశంలో దేశీయ బొగ్గు ఉత్పత్తి 997.26 మిలియన్ టన్నులకు (ఏంటీ) పెరిగింది, తద్వారా గత ఆర్థిక సంవత్సరం (2022-23) కంటే 11.65 శాతం వృద్ధిని నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జూలై 2024 వరకు, బొగ్గు ఉత్పత్తి 321.41 ఎంటీగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 9.6 శాతం వృద్ధిని నమోదు చేసింది. అయితే, ప్రస్తుత దిగుమతి విధానం ప్రకారం, బొగ్గు ఓపెన్ జనరల్ లైసెన్స్ (ఓజిఎన్) కింద ఉంది. తమ ఒప్పందం ప్రకారం వినియోగదారులు, సంబంధిత సుంకాన్ని చెల్లించి బొగ్గును దిగుమతి చేసుకోవచ్చు. దేశీయ బొగ్గు ఉత్పత్తిని పెంచడానికి, దిగుమతులకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం అనేక చర్యలను ప్రారంభించింది.

వార్షిక కాంట్రాక్ట్ పరిమాణం (ఏసిక్యూ) సాధారణ అవసరాలకు అనుగుణంగా 100 శాతం వరకు పెంచడం జరిగింది. ఏసిక్యూ 90 శాతం నిర్దేశక అవసరాలకు (నాన్ కోస్టల్) లేదా ఏసిక్యూని 70 శాతం సాధారణ అవసరాలకు (తీర విద్యుత్ ప్లాంట్లు) తగ్గించిన సందర్భాల్లో ఈ పెంపు జరిగింది. ఏసీక్యూ లో పెరుగుదల మరింత దేశీయ బొగ్గు సరఫరాలకు దారి తీస్తుంది, తద్వారా దిగుమతిపై ఆధారపడటం తగ్గుతుంది.

'శక్తి' పాలసీలోని పేరా బి (లతితితి) (ఎ) నిబంధనల ప్రకారం, ఉత్పత్తి చేసే విద్యుత్ కొనుగోలుకు స్వల్పకాలం పాటు బొగ్గు లింకేజీ అందించడం జరుగుతుంది. ఇది పవర్ ఎక్స్టెంజ్‌లలో ఏదైనా ఉత్పత్తి ద్వారా లేదా డీప్ పోర్టల్ ద్వారా పారదర్శక బిడ్డింగ్ ప్రక్రియ అనుసరించి ఆ లింకేజీ అందించడం జరుగుతుంది. అదనంగా, 2020లో ప్రవేశపెట్టిన నాన్-రెగ్యులేటెడ్ సెక్టార్ (ఎన్ఆర్ఎస్) లింకేజ్ వేలం విధానానికి సవరణతో, ఎన్ఆర్ఎస్ లింకేజ్ వేలంలో కోకింగ్ బొగ్గు (ముఖ్యంగా స్టీల్ తయారీలో వాడే బొగ్గు) లింకేజీల పదవీకాలం 30 సంవత్సరాల వరకు సవరించారు. శక్తి పాలసీ సవరించిన నిబంధనల ప్రకారం పవర్ ప్లాంట్‌లకు స్వల్పకాలికంగా అందించిన బొగ్గు అలాగే 30 సంవత్సరాల వరకు ఎన్ఆర్ఎస్ లింకేజీ వేలంలో కోకింగ్ బొగ్గు లింకేజీల పదవీకాలాన్ని పెంచడం బొగ్గు దిగుమతుల ప్రత్యామ్నాయంపై సానుకూల ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు.

విద్యుత్ రంగంలోని ప్రస్తుత లింకేజీ హోల్డర్లందరికీ పూర్తి పీపీఏ అవసరాన్ని తీర్చడానికి బొగ్గును బొగ్గు కంపెనీలు అందుబాటులో ఉంచాలని 2022లో ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

'వాషరీ డెవలపర్, ఆపరేటర్ (డబ్ల్యూడిఓ) మార్గం ద్వారా కోకింగ్ బొగ్గును ఉపయోగించి ఉక్కు' నామకరణంతో ఎన్ఆర్ఎస్ అనుసంధాన వేలం కింద కొత్త ఉప-విభాగాన్ని రూపొందించడానికి ప్రభుత్వం ఆమోదించింది. కాంట్రాక్ట్ వ్యవధి మొత్తం కాలానికి గుర్తించిన గనుల నుండి ఉక్కు రంగానికి దీర్ఘకాలిక బొగ్గు అనుసంధానం కోసం హామీతో కొత్త ఉప-విభాగాన్ని సృష్టించడం వల్ల దేశంలో కడిగిన కోకింగ్ బొగ్గు లభ్యత పెరుగుతుంది. దేశీయ కోకింగ్ బొగ్గు వినియోగం పెరుగుతుంది. దేశంలో ఉక్కు పరిశ్రమ, తద్వారా కోకింగ్ బొగ్గు దిగుమతులు తగ్గుతాయి.

బొగ్గు దిగుమతి ప్రత్యామ్నాయం కోసం 2020 మే 29న బొగ్గు మంత్రిత్వ శాఖలో అంతర్ మంత్రిత్వ కమిటీ (ఐఎంసి) ఏర్పాటు చేశారు. విద్యుత్ మంత్రిత్వ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ, వాణిజ్య మంత్రిత్వ శాఖ, ఉక్కు మంత్రిత్వ శాఖ, గనుల మంత్రిత్వ శాఖ, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఈ), పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డిపిఐఐటీ) నుండి ప్రతినిధులు , సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఈఏ), బొగ్గు కంపెనీలు, పోర్ట్‌లు ఈ ఐఎంసిలో సభ్యులు. ఐఎంసి పదకొండు సమావేశాలు ఇప్పటివరకు జరిగాయి. ఐఎంసి ఆదేశాల మేరకు, బొగ్గు దిగుమతులను ట్రాక్ చేయడానికి మంత్రిత్వ శాఖను అనుమతించడానికి బొగ్గు మంత్రిత్వ ఒక దిగుమతి డేటా సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. మరింత దేశీయంగా బొగ్గు సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా బొగ్గు ఉత్పత్తిని పెంచే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్‌రెడ్డి ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారం అందించారు.

బంగ్లాదేశ్ పార్లమెంట్ రద్దు

ఢాకా ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బంగ్లాదేశ్ అధ్యక్షుడు మొహమ్మద్ షాహబుద్దీన్ మంగళవారం పార్లమెంట్‌ను రద్దు చేశారు. దీనితో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ప్రధాని షేఖ్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఆమె తన పదవికి రాజీనామా చేసి, దేశం నుంచి పారిపోయిన మరునాడు ఈ పరిణామం చోటు చేసుకున్నది. 'అధ్యక్షుడు ఒక ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వు కింద జాతీయ సంస్గద్ (పార్లమెంట్)ను రద్దు చేశారు' అని బంగభవన్ (అధ్యక్ష ప్రాసాదం) అధికార ప్రతినిధి ఒకరు 'పిటిఐ'తో చెప్పారు. 'మూడు సాయుధ దళాల అధిపతులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, పౌర సమాజ ప్రతినిధులు, వివక్ష వ్యతిరేక విద్యార్థి ఉద్యమం (ఎడిఎస్ఎం) నేతలతో అధ్యక్షుని చర్చల అనంతరం పార్లమెంట్ రద్దుకు నిర్ణయం తీసుకోవడమైంది' అని అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేశారు. పూర్తి స్థాయి మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని అధికారులు ప్రకటించారు. కాగా, పార్లమెంట్ రద్దుకు అధ్యక్షుని ఉత్తర్వుతో తిరిగి ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి)చీఫ్, మాజీ ప్రధాని ఖాలెదా జియాను గృహ నిర్బంధం నుంచి విడుదల చేసినట్లు కూడా ఆ ప్రతినిధి వెల్లడించారు. 79 ఏళ్ల మాజీ ప్రధాని ఖాలెదా మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, గుండె సంబంధిత సమస్యలతో సహా వివిధ రుగ్మతలతో దీర్ఘ కాలంగా బాధ పడుతున్నారు. జూలై 1 నుంచి అరెస్టు అయిన వారిని విడుదల చేసే ప్రక్రియ మొదలైనట్లు, చాలా మందిని ఇప్పటికే విడుదల చేసినట్లు ఆ ప్రతినిధి తెలియజేశారు. వరుసగా నాలుగవ విడత ప్రధానిగా హసీనాను నియమిస్తూ జనవరి 7 తరువాత ఏర్పాటైన 12వ పార్లమెంట్ రద్దుకు వివక్ష వ్యతిరేక విద్యార్థి ఉద్యమ బృందం అంతకుముందు గడువు విధించింది. ఉద్యమ కీలక సమన్వయకర్తల్లో ఒకరైన నహీద్ ఇస్లామ్ మంగళవారం తెల్లవారు జామున సామాజిక మీడియాలో పోస్ట్ చేసిన ఒక వీడియోలో మధ్యంతర ప్రభుత్వ అధినేతగా నోబెల్ గ్రహీత మొహమ్మద్ యూనస్ పేరును ప్రతిపాదించారు. 84 ఏళ్ల యూనస్‌తో తాము ఇప్పటికే మాట్లాడామని, బంగ్లాదేశ్‌ను కాపాడేందుకు ఆ బాధ్యత స్వీకరణకు ఆయన అంగీకరించారని నహీద్ తెలిపారు. 'విద్యార్థులు ప్రతిపాదించిన ప్రభుత్వం కన్నా వేరే ప్రభుత్వాన్ని అంగీకరించేది లేదు. మేము చెప్పినట్లుగా ఏ సైనిక ప్రభుత్వాన్నీ లేదా సైన్యం మద్దతు ఉన్న ప్రభుత్వాన్నీ లేదా ఫాసిస్టుల ప్రభుత్వాన్నీ అంగీకరించేది లేదు' అని నహీద్ స్పష్టం చేశారు. నహీద్‌కు రెండు వైపులా మరి ఇద్దరు సమన్వయకర్తలు ఉన్నారు. యూనస్ ప్రస్తుతం దేశంలో లేరు. కానీ, హసీనా ప్రభుత్వం ఉద్వాసనను ఆయన స్వాగతించారు. ఈ పరిణామం దేశ 'రెండవ విమోచన'గా ఆయన పేర్కొన్నారు. గ్రామీణ్ బ్యాంక్ ద్వారా దారిద్ర్య వ్యతిరేక ఉద్యమం సాగించినందుకు ఆయన 2006లో నోబెల్ శాంతి బహుమతి గెలుచుకున్నారు. ముఖ్య నలహాదారుగా మధ్యంతర ప్రభుత్వానికి సారథ్యం వహించేందుకు ఆయన అంగీకరించారని ఒక ప్రతినిధిని ఉటంకిస్తూ 'డైలీ స్టార్' తెలియజేసింది. 'విద్యార్థులు ఎన్నో త్యాగాలు చేసినప్పుడు, దేశ ప్రజలు ఎన్నో త్యాగాలు చేసినప్పుడు నాకూ కొంత బాధ్యత ఉంటుంది. ఆ బాధ్యత స్వీకరించగలనని విద్యార్థులతో అప్పుడు చెప్పాను' అని యూనస్ తెలిపారు.

కూలిన నేపాల్ హెలికాప్టర్..ఐదుగురు మృతి

ఖాట్మండు ఆగష్టు 8(ఎక్స్ ప్రెస్ న్యూస్);;; నేపాల్‌లోని నువాకోట్ జిల్లాలోని శివపురి ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం ఎయిర్ డైనాస్టీ హెలికాప్టర్ కూలిపోయినట్లు అధికారులు ధృవీకరించారు. హెలికాప్టర్ ఖాట్మండు నుంచి బయలుదేరి సయాఫ్రూబెన్సికి వెళ్తోందని స్థానిక మీడియా తెలిపింది. హెలికాప్టర్‌ను సీనియర్ కెప్టెన్ అరుణ్ మల్లా పైలట్ చేశారు , టేకాఫ్ అయిన మూడు నిమిషాలకే గ్రౌండ్ స్టాఫ్‌తో సంబంధాలు తెగిపోయాయి. హెలికాప్టర్ టేకాఫ్ అయినప్పుడు అందులో నలుగురు చైనా జాతీయులు , పైలట్ సహా మొత్తం ఐదుగురు వ్యక్తులు ఉన్నారు. చైనా జాతీయులు రాసువాకు వెళ్తున్నారని స్థానిక మీడియా తెలిపింది. బుధవారం మధ్యాహ్నం 1:54 గంటలకు ఖాట్మండు నుంచి హెలికాప్టర్ బయలుదేరినట్లు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం (ఏఎం)లోని సోర్స్‌లను ఉటంకిస్తూ స్థానిక మీడియా తెలిపింది. సూర్య చౌర్‌కు చేరుకున్న తర్వాత 1:57 సమయంలో హెలికాప్టర్ అధికారులతో సంబంధాలు కోల్పోయింది.

త్యాగధనులకే పదవులు! పొలిట్ బ్యూరోలో తీర్మానం ..

-సమావేశమైన తెలుగుదేశం పొలిట్ బ్యూరో
-అందరి అభిప్రాయాలను తెలుసుకున్న చంద్రబాబు
-బుద్ధదేవ్ మృతికి సంతాపం తెలిపిన టీడీపీ అధినేత

అమరావతి, ఆగష్టు 8: నామినేటెడ్ పోస్ట్ లపై టిడిపి అధినేత చంద్రబాబు నేడు సీనియర్ నేతలతో చర్చలు జరిపారు.. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు అధ్యక్షతన ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నామినేటెడ్ పదవులపై సుదీర్ఘంగా చర్చించారు. గత ఎన్నికలలో ఎమ్మెల్యే సీట్లు దక్కని వారికి, పొత్తులో భాగంగా ఎన్నికలలో పోటీ చేయలేని వారికి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.. అలాగే పార్టీలో నమ్ముకున్న వారికి న్యాయం చేయాలని పలువురు చేయాలని కొందరు సూచించారు.

ఇక పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణంపైనా చర్చించారు.. విశాఖ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నిక అభ్యర్థిని ఈ భేటీలో ఖరారుపై కూడా సమావేశంలో నేతల అభిప్రాయాలను చంద్రబాబు సేకరించారు.. జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేపట్టడంతో పాటు జన్మభూమి-2ను అతి త్వరగా ప్రారంభించాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రంలో పేదరిక నిర్మూలనపై విస్తృతంగా చర్చించారు.

బుద్ధదేవ్ భట్టాచార్య మృతి బాధాకరం: చంద్రబాబు

బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య మరణం బాధాకరమని సీఎం చంద్రబాబు అన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. పశ్చిమ్ బెంగాల్ ఆధునిక చరిత్రను రూపొందించడంతో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. భట్టాచార్య కుటుంబానికి, మద్దతుదారులకు సీఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలి.. కేశినేని శివనాథ్

అమరావతి, ఆగష్టు 8: విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో 1,457 అంగన్ వాడీ కేంద్రాలు వుండగా వాటిలో 892 అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని, అందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణదేవికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ లోని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవిని గురువారం ఆమె ఛాంబర్ లో కలిసి ఎన్.టి.ఆర్ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి చేయాల్సిన అభివృద్ధి పనుల అనుమతి కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

జిల్లాలో సొంత భవనాలు వుండి ప్రహారీ గోడలు లేని 357 అంగన్వాడీ కేంద్రాలకు ప్రహారీ గోడల నిర్మాణం, అదనంగా మరో 60 అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, సొంత భవనాలు లేని 892 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాల్సిందిగా అభ్యర్థించటం జరిగింది. అలాగే విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం అంగన్వాడీ కేంద్రాలు 1,457 వుండగా, వీటిలో స్వంత భవనాలు కేవలం 583 అంగన్వాడీ కేంద్రాలకు మాత్రమే వున్నట్లు తెలియజేశారు. ఇందులో 226 కేంద్రాలకు మాత్రమే కాంపౌండ్ వాల్ వున్నట్లు వివరించారు. ఎం.పి కేశినేని శివనాథ్ చేసిన అభ్యర్థనపై కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవి సానుకూలంగా స్పందించారు.

వైసీపీకి బిగ్ షాక్.. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే దొరబాబు రాజీనామా

అమరావతి ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు వైసీపీకి బుధవారం రాజీనామా చేశారు. పిఠాపురంలోని తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడిన దొరబాబు.. వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం కూటమితో కలిసి పనిచేస్తానని చెప్పారు. త్వరలో తన భవిష్యత్ ప్రణాళికను తెలియజేస్తానన్న ఆయన.. గత 25 ఏళ్లుగా తనను వెన్నంటి నడిపించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి స్వలోభాలకు ఆశపడి రాజీనామా చేయలేదన్నారు. వెన్నుపోటు రాజకీయాలు చేయడం తమకు తెలియదన్నారు. వీలైనంత త్వరలో భవిష్యత్ ప్రణాళికను తెలియజేస్తానని చెప్పారు.

కిడ్నీ రోగికి వెస్సో ఆర్థిక సహాయం

హైదరాబాద్ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్) కిడ్నీ రోగికి వెస్సో సంస్థ ఆర్థిక సహాయాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకుంది. సహాయంహైదరాబాద్ మియాపూర్ నివాసి సంబూరి వీరభోగ వసంత రాయలు(45) ప్రింటింగ్ అండ్ డిజైనింగ్ పని చేసే వారు. ఆయన గత కొద్ది సంవత్సరాలుగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు.

2020లో రెండు కిడ్నీల వైఫల్యం కారణంగా నేటి వరకు డయాలిసిస్ మాట్లాడుతూ స్థానిక నాయకులు పైనే ఆధార పడి జీవిస్తున్నారు. రక్త స్రావం వలన, గత ఏడాది బ్రెయిన్ సర్జరీ జరిగింది. సర్జరీ సమయంలో పుర్రె ఎముక కొంత భాగం తొలగించడం జరిగింది. కొద్ది రోజుల క్రితమే తొలగించిన ఎముకను తిరిగి అమర్చే ప్రక్రియ కొరకు నిజాంపేట్ శ్రీశ్రీ హోలిస్టిక్ ఆసుపత్రిలో సర్జరీ జరిగింది. సర్జరీ అనంతరం తగ్గని జ్వరంతో ఇప్పటికీ ఐసీయూ లో ఆయనకు వెంటిలేటర్ పై చికిత్స చేస్తున్నారు. చికిత్స నిమిత్తం ఇప్పటి వరకు 2.5 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి బిల్లు అయింది.

టైలర్ గా పని చేస్తున్న ఆయన భార్య నాగశేషు కుమారి బంధు మిత్రుల సహాయంతో కొంత వరకు బిల్లు చెల్లించగలిగారు. మిగిలిన ఆసుపత్రి బిల్లు చెల్లింపుల నిమిత్తం ఆర్థిక సహాయం కొరకు ఆమె వెస్సో ని సంప్రదించారు. వెస్సో గౌరవ దాతల సహకారంతో వారికి రూ.60,800/- అందజేసింది. ఆగస్టు 7వ తారీఖున కూకట్ పల్లి బ్రహ్మం గారి గుడి లో జరిగిన ఒక సేవా కార్యక్రమం లో గౌరవ దాతలు తమ చేతుల మీదగా నాగశేషు కుమారి కి రూ.60,800/- చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్ సంస్థాపకులు పెంట శ్రీనివాస ఆచార్య మాట్లాడుతూ స్థానిక నాయకులు సంఘీయుల యొక్క అత్యంత న్యాయమైన సమస్యలను వెస్సో దృష్టికి తీసుకొని వెళ్లడమే కాకుండా, వారి విరాళాల సేకరణలో కూడా తమ పరిధిలో అత్యధికంగా దాతల విరాళాలు వెళ్లే విధంగా కృషి చేయాలని, అప్పుడే లబ్ధిదారునికి అవసర మైన పూర్తి సహాయం అందచేయగలిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సేవా కార్యక్రమం లో విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం ఆంధ్రప్రదేశ్ చైర్ పర్సన్ ఆచార్య చంద్రపాటి, విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షులు అడ్లూరి రవీంద్ర చారి, విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్ నుండి పూడి బంగారయ్య, కందుకూరి ఇంద్రసేనా చారి, కోరిమిల్లి లక్ష్మీనారాయణ, వి.కె.ఎఫ్.ఎస్.టి నుండి వెదురుపర్తి శ్రీ మంగేష్, వింజరపు గోవిందరావు, అనుపోజు మల్లికార్జున రావు, ఆలయ ట్రస్టీలు కమ్మరి పాండురంగ ఆచార్యులు, సూతలపాటి వెంకట ఫణిబాబు తదితర ప్రభృతులుపాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు లో వెస్సో ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ బంగారు శ్రీనివాస్ మాట్లాడుతూ వీరభోగ వసంత రాయలు చికిత్సకు ఆర్థిక సహాయం చేసి ఆదుకొన్న గౌరవ దాతలకు పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

గృహ వినియోగానికి ఉన్నత శ్రేణి బొగ్గుకు డిమాండ్

న్యూఢిల్లీ, ఆగష్టు 8: అన్ని శ్రేణుల బొగ్గు అవసరాలను అంచనా వేయడానికి అంతర్ మంత్రిత్వ శాఖల కమిటీ (దిగుమతుల ప్రత్యామ్నాయం కోసం ఏర్పాటు చేశారు) వివిధ సమావేశాలు నిర్వహించింది. ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్న దృష్ట్యా సిమెంట్, అల్యూమినియం, స్పాంజ్ ఐరన్ వంటి బొగ్గు వినియోగ పరిశ్రమల్లో ఉన్నత శ్రేణి బొగ్గుకు గణనీయమైన డిమాండ్ ఉంది.

జాతీయ ఉక్కు విధానం, 2017 వివరాల ప్రకారం, దేశంలో ముడి ఉక్కు ఉత్పత్తి 2017 ఆర్థిక సంవత్సరంలో 101 మిలియన్ టన్నుల నుంచి 2030 ఆర్థిక సంవత్సరం నాటికి 300 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా వేసింది. ప్రస్తుతం 2024 ఆర్థిక సంవత్సరంలో 148 మెట్రిక్ టన్నుల ముడి ఉక్కు ఉత్పత్తి అవుతోంది. ఉక్కు ఉత్పత్తి పెరుగుదల భారతదేశంలో ఖనిజ కోకింగ్ బొగ్గు అవసరాన్ని పెంచుతుందని భావిస్తున్నారు.

2024-25 నాటికి దేశవ్యాప్తంగా 1 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు, అదేవిధంగా 2026-27 నాటికి కోల్ ఇండియా లిమిటెడ్ ఉత్పత్తిని 1 బిలియన్ టన్నులకు పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఫలితంగా బొగ్గు లభ్యత పెరగడం వల్ల ఈ శ్రేణి బొగ్గు అవసరాన్ని అందుబాటులో ఉన్న మేరకు తీర్చగలుగుతుంది.

కోకింగ్ బొగ్గును దిగుమతి చేసుకోకుండా ప్రత్యామ్నాయంగా, ఉక్కు రంగం ద్వారా కోకింగ్ బొగ్గు ప్రస్తుత డొమెస్టిక్ బ్లెండింగ్‌ను ప్రస్తుతమున్న 10-12 శాతం నుండి 30-35 శాతానికి పెంచాలి. తదనుగుణంగా, జాతీయ ఉక్కు విధానం 2017 లో అంచనా వేసిన దేశీయ కోకింగ్ బొగ్గు అవసరాలను తీర్చడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ 2022 ఆర్థిక సంవత్సరంలో మిషన్ కోకింగ్ కోల్ ను ప్రారంభించింది. 2030 నాటికి దేశీయ ముడి కోకింగ్ బొగ్గు ఉత్పత్తిని 140 మెట్రిక్ టన్నులకు పెంచడానికి అవసరమైన అన్ని చర్యలను బొగ్గు మంత్రిత్వ శాఖ తీసుకుంది.

కోకింగ్ బొగ్గు సరఫరా: 2024 ఆర్థిక సంవత్సరంలో శుభ్రపరిచిన దేశీయ కోకింగ్ బొగ్గు సరఫరా 5.4 మిలియన్ టన్నులు (ఏడాదికి), ఇందులో కోల్ ఇండియా లిమిటెడ్ నుండి 2.22 ఎంటిపిఎ గా ఉంది. బొగ్గు శుభ్రం చేసే వాషెరీల ఏర్పాటుతో 2030 నాటికి ఉక్కు రంగానికి 23 ఎంటీపీఏ కోకింగ్ బొగ్గును సరఫరా చేయగలుగుతుంది.

ఈ మేరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి లోక్ సభకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

సాగర్ ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి నీటి విడుదల

నాగార్జున సాగర్ ఆగష్టు8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);నాగార్జున సాగర్ జలాశయంలోకి వరద నీరు కొనసాగుతోంది. దీంతో సాగర్ ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి నీటి విడుదల చేస్తున్నారు అధికారులు. జలాశయంలోనికి ఇన్‌ఫ్లో 3,20,352 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో కూడా అంతే క్యూసెక్కులుగా ఉంది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 584.50 అడుగులకు చేరుకుంది. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కూడా వరద కొనసాగుతోంది. ప్రాజెక్టులోకి 11,121 క్యూసెక్కులు నీరు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఏబివిపి మారడ్‌పల్లి టౌన్ కమిటీ అధ్యక్షులుగా డా॥ మల్లారెడ్డి

హైదరాబాద్ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ పీజీ కాలేజ్ సికింద్రాబాద్ లో మారడ్ పల్లి టౌన్ కమిటీని నియమించారు. విద్యార్థులకు బాధ్యతలు తెలియజేయడానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలు హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బాలు మాట్లాడుతూ మారేడుపల్లి నూతన కమిటీ కి ఎన్నికైన విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యత ప్రకటించిన ప్రతి ఒక్క విద్యార్థి నాయకుడు అంతఃకరణశుద్ధితో పని చేసి, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా మారేడుపల్లి నూతన ప్రెసిడెంట్ గా బాధ్యతలు తీసుకున్న యూనివర్సిటీ పీజీ కాలేజీ ఫిజిక్స్ లెక్చర్ డా. మల్లారెడ్డి సార్ మాట్లాడుతూ, ంఃఎఖ గొప్పతనం గురించి కొనియాడుతూ, ంఃఎఖ చేసిన అనేక ఉద్యమల గురించి విద్యార్థి నాయకులకి వివరించడం జరిగింది. అధ్యక్షులుగా డా. మల్లారెడ్డి ,కార్యదర్శిగా ప్రణయ్,సహాయ కార్యదర్శులుగా హరీష్ ,మానస,మీడియా కన్వీనర్గా గౌతమ్, సబ్యులు గా మనోహర్, రాజు వంశీ కృష్ణ, మరియు సుమన్ ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ తో పాటుగా, యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, ఎస్ఎఫ్ డి కన్వినర్గా జి.ప్రసాద్ ,యాదగిరి, కోకన్వినర్గా బాలజినియమితులైనారు ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ తో పాటుగా, యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, కాలేజీ వైస్ ప్రెసిడెంట్ ఉడిత్, జాయింట్ సెక్రటరీ మహేష్, శివాని మరియు ఐఉ గర్ల్స్ కన్వీనర్ జోష్నా మరియు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్ భద్రత కుదింపుపై హైకోర్టులో విచారణ

అమరావతి ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరిగింది. తన భద్రత కుదింపుపై జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కోర్టులో ఇరు వర్గాల వాదనలు కొనసాగాయి. జగన్ బుల్లెట్ ప్రూఫ్ వాహనం కూడా సరిగా పనిచేయడం లేదని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. దాంతో బుల్లెట్ ప్రూఫ్ వాహనం నిర్వహణ బాధ్యత ఎవరిదని హైకోర్టు ప్రశ్నించింది. ఇంటెలిజెన్స్ దని ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. దాంతో న్యాయమూర్తి మంచి బుల్లెట్ ప్రూఫ్ వాహనం, జామర్ ఇవ్వొచ్చు కదా అని అడిగారు. దానికి అటార్నీ జనరల్ వేరే బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఉందో లేదో తెలుసుకుని చెబుతానని కోర్టుకు విన్నవించుకున్నారు.

త్వరలో లోక్‌సభలో వఖ్ఫ్ (సవరణ) బిల్లు

న్యూఢిల్లీ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ప్రభుత్వం వఖ్ఫ్ (సవరణ) బిల్లు 2024ను త్వరలో లోక్ సభలో ప్రవేశపెట్టనున్నది. వక్ఫ్ చట్టం 1995కు కొన్ని మార్పులు తెచ్చి ఈ కొత్త బిల్లును ప్రవేశపెట్టనున్నారు. ఈ కొత్త బిల్లు ప్రకారం 'జిల్లా కలెక్టర్లకు' కొన్ని అధికారాలను కల్పించారు. దాని ప్రకారం వక్ఫ్ చట్టం కు సంబంధించిన వివాదాలను పరిష్కరించే అధికారాలు కలెక్టరుకు కల్పించారు. ముసాయిదా బిల్లు లో 'వక్ఫ్' పదాన్ని 'యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్ మెంట్, ఎ

నివురుగప్పిన నిప్పులా పశ్చిమాసియా.. యుద్ధం అనివార్యమేనా?

న్యూ డిల్లీ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);;పశ్చిమాసియా నివురుగప్పిన నిప్పులా, ఏ క్షణమైనా బద్దలయ్యే అగ్నిపర్వతంలా ఉంది. ఇజ్రాయెల్‌పై హమాస్ రాకెట్ దాడులతో పది నెలల కిందట భగ్గుమన్న పశ్చిమాసియాలో పరిస్థితులు అంతకంతకు జటిలమవుతున్నాయి. ఇటీవల ఇద్దరు హమాస్ అగ్ర నేతలతో పాటు హెజ్బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్‌ను ఇజ్రాయెల్ మట్టుబెట్టడంతో ప్రతీకారానికి ఇరాన్ కత్తులు నూరుతోంది. హమాస్ సైనిక విభాగాధిపతి మహమ్మద్ డెయిఫ్‌ను గాజాలో మట్టుబెట్టిన ఇజ్రాయెల్, అంతకు ఒక రోజు ముందు ఆ సంస్థ చీఫ్ హనియాను పథకం ప్రకారం హత్య చేసింది.తమ దేశ రాజధాని టెహరాన్‌లోకి ఏజెంట్లను పంపించి, హనియా బస చేసిన హోటల్ గదిలో బాంబులు అమర్చి మరీ హతమార్చడాన్ని ఇరాన్ తేలిగ్గా తీసుకోలేకపోతోంది. 'ఇక ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవడం మా బాధ్యత' అంటూ ఇరాన్ సుప్రీం కమాండర్ అయతొల్లా ఖమేనీ చేసిన ప్రకటనతో యుద్ధం అనివార్యమనే సంగతి స్పష్టమైపోయింది. అది నేడా, రేపా అనేది తేలవలసి ఉందంతే. సిరియా రాజధాని దమాస్కస్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయెల్ మూడు నెలల క్రితం దాడులు జరపడంతో అందుకు ప్రతీకారంగా ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై రాకెట్ దాడులకు పాల్పడింది. అయితే అవి పరిమిత దాడులు మాత్రమే. పశ్చిమాసియాలో పూర్తిస్థాయి యుద్ధాన్ని కోరుకోవడం లేదని అప్పట్లోనే స్పష్టం చేసిన ఇరాన్, ఈసారి హనియా హత్యతో ఇజ్రాయెల్‌పై తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతోంది.ఇరాన్ విరుచుకుపడక తప్పదన్న సంగతి గ్రహించిన అమెరికా మిత్రదేశానికి అండగా ఇప్పటికే ఫైటర్ జెట్ విమానాలను, యుద్ధనౌకలను తరలించి మిత్రదేశానికి అండగా నిలబడింది. మరో వైపు ఇరాన్ సైతం మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. రష్యా, చైనాల సహకారంకోసం పావులు కదుపుతోంది. ప్రస్తుత పరిణామాలను త్రైపాక్షిక కూటమిగా ఎదుర్కోవలసిన అవసరాన్ని నొక్కి చెబుతూ వాటి సహాయాన్ని కూడగడుతోంది. ఇందులో భాగంగా రష్యా జాతీయ భద్రతా మండలి కార్యదర్శి తాజాగా ఇరాన్‌ను సందర్శించి, ఆ దేశాధ్యక్షుడితో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించు కుంది. ఇరాన్, లెబనాన్, సిరియా దేశాల సహాయ సహకారాలతో ఇజ్రాయెల్‌పై హమాస్, హెజ్బొల్లా ఉగ్రవాద సంస్థలు ఎన్నో ఏళ్లుగా దాడులకు పాల్పడుతున్నాయి.హమాస్–ఇజ్రాయెల్ మధ్య ప్రత్యక్ష యుద్ధం మొదలయ్యాక హెజ్బొల్లా సైతం అడపాదడపా ఇజ్రాయెల్ భూభాగాలపై రాకెట్ దాడులకు దిగుతోంది. తాజాగా తమ మిలిటరీ కమాండర్‌ను మట్టుబెట్టడంతో భగ్గుమన్న హెజ్బొల్లా ఇజ్రాయెల్‌తో ప్రత్యక్ష దాడులకు దిగేందుకు ప్రణాళిక రచించుకుంటోంది. ఈసారి హెజ్బొల్లా మిలిటరీ దాడులకు పరిమితం కాబోదన్న ఇరాన్ హెచ్చరికల వెనుక సామాన్య పౌరులపైనా సదరు ఉగ్రవాద సంస్థ దాడులకు తెగబడుతుందన్న హెచ్చరికలు దాగి ఉండటం కలవరం కలిగిస్తోంది. ఇరు దేశాల మధ్య యుద్ధం తలెత్తినప్పుడు జననష్టం జరగరాదన్నది యుద్ధనీతి.దీనికి ఇజ్రాయెల్ ఏనాడో తిలోదకాలిచ్చిందనడానికి గాజాలో రోజూ వందల సంఖ్యలో బలవుతున్న అమాయక జనమే ఉదాహరణ. ఇక హెజ్బొల్లా, హమాస్ వంటి ఉగ్రవాద సంస్థలకు నీతి సూత్రాలు, యుద్ధ నియమాలు వర్తిస్తాయనుకోవడం అత్యాశే. కాబట్టి ఈసారి ఇజ్రాయెల్‌పై ముప్పేట దాడి మొదలైతే, ఆ దేశంలో కూడా జనహననం తప్పదన్నమాటే. హమాస్– ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు జరుగుతున్న సంధి ప్రయత్నాల్లో కీలక పాత్ర పోషిస్తున్న హనియాను ఇజ్రాయెల్ మట్టుపెట్టడంతో మధ్యవర్తులైన ఖతార్, ఈజిప్టు దేశాల ప్రతినిధులు విస్తుపోయారు. ఇక చర్చలు ముందుకు ఎలా సాగుతాయని వారు నిస్పృహ వ్యక్తం చేస్తున్నారు. ఇజ్రాయెల్‌కు, హమాస్, హెజ్బొల్లా, ఇరాన్‌కూ మధ్య యుద్ధం తలెత్తితే, ఇక దానిని ఏ శక్తీ అడ్డుకోలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పశ్చిమాసియాలో రగులుతున్న ఉద్రిక్తతల కారణంగా పలు దేశాలు టెహ్రాన్, టెల్ అవీవ్‌లకు తమ విమానయాన సర్వీసులను రద్దు చేయడంతో పాటు ఆయా దేశాల్లో ఉన్న తమ పౌరులను అప్రమత్తం చేస్తున్నాయి. మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు అండగా నిలిచిన అమెరికా, మరో వైపు యుద్ధ నివారణకు దౌత్య యత్నాలను ముమ్మరం చేసింది. అయితే ఇజ్రాయెల్‌కు అండదండలందిస్తూ సంధి యత్నాలకు ప్రయత్నిస్తున్న అమెరికా యత్నాలు ఫలించే అవకాశాలు తక్కువే. ఈ నేపథ్యంలో పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నివారణకు అన్ని దేశాలూ సంయమనం పాటించాలంటూ ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం చేసిన విజ్ఞప్తిని పట్టించుకునేదెవరు? పాటించేదెవరు?.

జాతీయ జిల్లా ఖనిజ సంస్థ (డిఎంఎఫ్)

న్యూఢిల్లీ, ఆగష్టు 8: కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ 2024 జూలై 20న జాతీయ జిల్లా ఖనిజ సంస్థ (నేషనల్ డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్–డిఎంఎఫ్) పోర్టల్‌ను ప్రారంభించింది. ప్రధానమంత్రి ఖనిజ క్షేత్ర సంక్షేమ పథకం ద్వారా ప్రాజెక్టుల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం దిశగా 'డిఎంఎఫ్' నిధుల వినియోగంపై సమర్థ పర్యవేక్షణ దీని ప్రధాన లక్ష్యం. అలాగే నిర్ణయాల సంబంధిత ప్రక్రియలోనూ ఈ పోర్టల్ తోడ్పాటు ఉంటుంది. మరోవైపు వనరుల గరిష్ఠ కేటాయింపు, ప్రాధాన్యరంగాల్లో ప్రభావశీల సంక్షేమ–అభివృద్ధి కార్యక్రమాల అమలు, దిద్దుబాటు చర్యల కార్యాచరణ రూపకల్పన, 'డిఎంఎఫ్'ల పరిధిలోని సమాజాలకు సామాజిక–ఆర్థిక ప్రయోజనాల గరిష్ఠీకరణ వంటివి కూడా ఈ పోర్టల్ ప్రాథమ్యాలుగా ఉంటాయి.

'డిఎంఎఫ్' ప్రాజెక్టుల అమలు, పర్యవేక్షణ, గతిశీల విశ్లేషణలు, ఉత్తమ పద్ధతుల పరస్పరానుసరణ, ఏకీకృత సమాచారం వంటివి ఇందులో లభ్యమవుతాయి. ప్రస్తుతం 23 రాష్ట్రాల్లోని 645 'డిఎంఎఫ్'లు ఈ పోర్టల్ అంతర్భాగమయ్యాయి.

కేంద్ర బొగ్గు–గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ ఈ సమాచారం వెల్లడించారు.

నోబెల్ గ్రహీత యూనస్‌కు బంగ్లా పగ్గాలు..

న్యూ డిల్లీ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్)బంగ్లాదేశ్ అధ్యక్షుడు మొహమ్మద్ షాహబుద్దీన్ మంగళవారం పార్లమెంట్‌ను రద్దు చేశారు. దీనితో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ప్రధాని షేఖ్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఆమె తన పదవికి రాజీనామా చేసి, దేశం నుంచి పారిపోయిన మరునాడు ఈ పరిణామం చోటు చేసుకున్నది. 'అధ్యక్షుడు ఒక ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వు కింద జాతీయ సంగ్సద్ (పార్లమెంట్)ను రద్దు చేశారు' అని బంగభవన్ (అధ్యక్ష ప్రాసాదం) అధికార ప్రతినిధి ఒకరు 'పిటిఐ'తో చెప్పారు. 'మూడు సాయుధ దళాల అధిపతులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, పౌర సమాజ ప్రతినిధులు, వివక్ష వ్యతిరేక విద్యార్థి ఉద్యమం (ఎడిఎస్ఎం) నేతలతో అధ్యక్షుని చర్చల అనంతరం పార్లమెంట్ రద్దుకు నిర్ణయం తీసుకోవడమైంది' అని అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేశారు.పూర్తి స్థాయి మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని అధికారులు ప్రకటించారు. కాగా, పార్లమెంట్ రద్దుకు అధ్యక్షుని ఉత్తర్వుతో తిరిగి ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి)చీఫ్, మాజీ ప్రధాని ఖాలెదా జియాను గృహ నిర్బంధం నుంచి విడుదల చేసినట్లు కూడా ఆ ప్రతినిధి వెల్లడించారు. 79 ఏళ్ల మాజీ ప్రధాని ఖాలెదా మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, గుండె సంబంధిత సమస్యలతో సహా వివిధ రుగ్మతలతో దీర్ఘ కాలంగా బాధ పడుతున్నారు. జూలై 1 నుంచి అరెస్టు అయిన వారిని విడుదల చేసే ప్రక్రియ మొదలైనట్లు, చాలా మందిని ఇప్పటికే విడుదల చేసినట్లు ఆ ప్రతినిధి తెలియజేశారు. వరుసగా నాలుగవ విడత ప్రధానిగా హసీనాను నియమిస్తూ జనవరి 7 తరువాత ఏర్పాటైన 12వ పార్లమెంట్ రద్దుకు వివక్ష వ్యతిరేక విద్యార్థి ఉద్యమ బృందం అంతకుముందు గడువు విధించింది. ఉద్యమ కీలక సమన్వయకర్తల్లో ఒకరైన నహీద్ ఇస్లామ్ మంగళవారం తెల్లవారు జామున సామాజిక మీడియాలో పోస్ట్ చేసిన ఒక వీడియోలో మధ్యంతర ప్రభుత్వ అధినేతగా నోబెల్ గ్రహీత మొహమ్మద్ యూనస్ పేరును ప్రతిపాదించారు.84 ఏళ్ల యూనస్‌తో తాము ఇప్పటికే మాట్లాడామని, బంగ్లాదేశ్‌ను కాపాడేందుకు ఆ బాధ్యత స్వీకరణకు ఆయన అంగీకరించారని నహీద్ తెలిపారు. 'విద్యార్థులు ప్రతిపాదించిన ప్రభుత్వం కన్నా వేరే ప్రభుత్వాన్ని అంగీకరించేది లేదు. మేము చెప్పినట్లుగా ఏ సైనిక ప్రభుత్వాన్నీ లేదా సైన్యం మద్దతు ఉన్న ప్రభుత్వాన్నీ లేదా ఫాసిస్టుల ప్రభుత్వాన్నీ అంగీకరించేది లేదు' అని నహీద్ స్పష్టం చేశారు. నహీద్‌కు రెండు వైపులా మరి ఇద్దరు సమన్వయకర్తలు ఉన్నారు. యూనస్ ప్రస్తుతం దేశంలో లేరు. కానీ, హసీనా ప్రభుత్వం ఉద్వాసనను ఆయన స్వాగతించారు. ఈ పరిణామం దేశ 'రెండవ విమోచన'గా ఆయన పేర్కొన్నారు. గ్రామీణ్ బ్యాంక్ ద్వారా దారిద్ర్య వ్యతిరేక ఉద్యమం సాగించినందుకు ఆయన 2006లో నోబెల్ శాంతి బహుమతి గెలుచుకున్నారు. ముఖ్య నలహాదారుగా మధ్యంతర ప్రభుత్వానికి సారథ్యం వహించేందుకు ఆయన అంగీకరించారని ఒక ప్రతినిధిని ఉటంకిస్తూ 'డైలీ స్టార్' తెలియజేసింది. 'విద్యార్థులు ఎన్నో త్యాగాలు చేసినప్పుడు, దేశ ప్రజలు ఎన్నో త్యాగాలు చేసినప్పుడు నాకూ కొంత బాధ్యత ఉంటుంది. ఆ బాధ్యత స్వీకరించగలనని విద్యార్థులతో అప్పుడు చెప్పాను' అని యూనస్ తెలిపారు.

పండ్రాగస్టున సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం

–హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
–ప్రారంభోత్సవం రెండో పంపు వద్ద
–ప్రారంభోత్సవ కార్యక్రమ పర్యవేక్షణకు నోడల్ అధికారి
–వైరాలో భారీ బహిరంగ సభ
–నీటిపారుదలశాఖ అధికారుల సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ ఆగష్టు 8:పారంభించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై జలసౌదలో ఆయన నీటిపారుదల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. నీటిపారుదల శాఖా కార్యదర్శి రాహుల్ బొజ్జ,సహాయ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఇ. యన్. సి లు అనిల్ కుమార్,నాగేందర్ రావు,డిప్యూటీ ఇ. యన్. సి కే.శ్రీనివాస్ తదితరులు ఈ సమీక్ష లో పాల్గొ న్నారు. ఆ రోజు ఉదయం రాష్ట్ర రాజధానిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరా కు ముఖ్యమంత్రి చేరుకుంటారని ఆయన తెలిపారు. అక్కడే భోజనాలు పూర్తి చేసుకుని అనంతరం వైరాలో జరగనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని ఆయన చెప్పారు. ప్రాజెక్ట్ రెండో పంప్ హౌస్ నుండి ఈ ప్రాజెక్ట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంబిస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.మొత్తం ఈ కార్యక్రమ పర్యవేక్షణకు గాను ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించాం.తిరిగి సాయంత్రం హైదరాబాద్ కు చేరుకుని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గవర్నర్ ఆనవాయితిగా ఏర్పాటు చేసే తేనీటి విందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని తెలిపా రు.

ప్రధాన మంత్రి మాతృ వందన యోజన ద్వారా గర్భిణులు, బాలింతలకు ఆర్థిక సాయం

న్యూఢిల్లీ, ఆగష్టు 8: జాతీయ ఆహార భద్రతా చట్టం, 2013లోని సెక్షన్ 4 ప్రకారం గర్భిణులు, బాలింతలకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రధానమంత్రి మాతృ వందన యోజనను అమలు చేస్తున్నారు.

ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా ప్రసూతి ప్రయోజనాలు మొదటి బిడ్డకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ విధానంలో ?5,000/– లబ్ధిదారుని బ్యాంక్ లేదా పోస్టాఫీస్ ఖాతాకు నేరుగా బదిలీ అవుతాయి. ప్రసూతి ప్రయోజనాల కోసం ఆమోదించిన నిబంధనల ప్రకారం ప్రసవం తర్వాత జననీ సురక్ష యోజన కింద అర్హులైన మహిళలు, మిగిలిన నగదు ప్రోత్సాహకాన్ని పొందుతారు. తద్వారా, ఒక మహిళ సగటున రూ .6,000/– నగదు ప్రయోజనాన్నీ పొందగలుగుతుంది. ఈ పథకం కింద గర్భిణీ స్త్రీల రెండో కాన్పులో ఆడపిల్ల జన్మిస్తే ?6,000/– నగదు ప్రోత్సాహకాన్ని కూడా అందిస్తారు. ఆడపిల్లల పట్ల సానుకూల ప్రవర్తనా మార్పును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఇది అమలు చేస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి అందిన సమాచారం ప్రకారం, ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మాతృ వందన యోజన, జననీ సురక్ష యోజన పథకాలతో పాటు, డాక్టర్ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వైద్య సేవ అనే రాష్ట్ర ప్రాయోజిత ప్రసూతి ప్రయోజన పథకాన్ని అమలు చేస్తోంది, దీని కింద రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎంపిక చేసిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవించే గర్భిణీ స్త్రీలందరికీ రూ .5,000/– ఇస్తున్నారు.

ఈ విషయాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి అన్నపూర్ణాదేవి రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ వాటాలు లిమిటెడ్ వాటాలను 360 వన్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్ఆ వేతికి ఆమోదం తెలిపిన సిసిఐ

న్యూఢిల్లీ, ఆగష్టు 8: వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో వాటాలను 360 వన్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్ కొనుగోలు చేయుటకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆమోదించింది.

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాలో 360 వన్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్ (360 ఫండ్) కేటగిరీ ఎఎ ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌గా నమోదైంది. భారతదేశంలోను, ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో పెట్టుబడి పెట్టడం కోసందీన్ని ఏర్పాటు చేశారు. 360 ఫండ్ కు 360 వన్ ఆల్టర్నేట్స్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (360 ఏఏఎమ్ఎల్) పెట్టుబడి మేనేజర్‌గా ఉంది. 360 ఏఏఎమ్ఎల్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ, ఇది 360 వన్ డబ్ల్యుఏఎమ్ లిమిటెడ్ (360 ఓడబ్ల్యుఎల్) నియంత్రణలో పనిచేస్తుంది. 360 ఫండ్, 360 ఏఏఎమ్ఎల్‌లను కలిపి "360 వన్/ అక్వెరర్"గా సూచిస్తారు. 360 వన్ సంస్థలకు 360 ఏఏఎమ్ఎల్ పెట్టుబడి నిర్వహణ సేవలను అందిస్తుంది.వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (విహెచ్ఎఫ్‌సిఎల్/టార్గెట్) భారతదేశంలో ఇతర సేవలతో పాటుగా రుణాలు, గృహ రుణాలు, ఇంటి విస్తరణ రుణాలు, ప్లాట్, నిర్మాణ రుణాలు, నిర్మాణ రుణం, ఆస్తిపై రుణాలు అలాగే సూక్ష్మ/ఎమ్ఎస్ఎమ్ఇ రుణాలను అందిస్తుంది. వాస్తు ఫిన్‌సర్వ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనేది పూర్తిగా విహెచ్ఎఫ్‌సిఎల్ యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అలాగే ఇది ఆర్థిక సేవలను అందించే వ్యాపారంలో నిమగ్నమై ఉంది, ప్రత్యేకించి ఎవరైనా వ్యక్తి, సంస్థ, కార్పొరేట్ బాడీ లేదా ఏదైనా ఇతర సంస్థలకు హామీపై లేదా హామీ లేకుండా రుణాలు, క్రెడిట్/ముందస్తు చెల్లింపును అందిస్తుంది. దానితో పాటు ఇది కార్, వాణిజ్య వాహనాలు, ట్రాక్టర్, నిర్మాణ సామగ్రి మొదలైన వాటి కోసం అలాగే ఆస్తిపై రుణాలను అందిస్తుంది.

360 ఫండ్, దాని వివిధ పథకాలు, అనుబంధ సంస్థల ద్వారా, టార్గెట్ (ప్రతిపాదిత కలయిక)లోని ఈక్విటీ షేర్ల సెకండరీ కొనుగోలు కోసం ప్రతిపాదిస్తుంది.

నిజాయితీగా పనిచేయాలి.. అవినీతికి పాల్పడితే జైలుకే..

వరంగల్, ఆగష్టు 8: నియోజకవర్గంలోఎలాంటి అవినీతి అక్రమాలు లేకుండా, నిజాయితీగా పరిపాలన అందించాలని, అవినీతికి పాల్పడితే జైలుకు పంపించడం ఖాయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో నూతన చైర్పర్సన్, పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎస్ఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వంగా, ప్రజా సేవకుడిగా పరిపాలన చేయడం జరుగుతుందన్నారు. నూతన పాలకవర్గం మూడు మండలాలను రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిజాయితీగా పని చేయాలని కోరారు.

భూపాలపల్లి నియోజకవర్గంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని పైరవీకారులుగా అవతారం ఎత్తి, డబ్బులు తీసుకున్నారని వారు వెంటనే నెల రోజుల్లో బాధితులకు డబ్బులు తిరిగి చెల్లించాలని, లేకుంటే, అవినీతికి పాల్పడ్డ వారు నాపక్కన ఉన్నవారైనా సరే జైలుకు పంపడం ఖాయమని జీఎస్ఆర్ హెచ్చరించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని, పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, మంత్రులను నిద్రపోనివ్వనని, రానున్న మూడేళ్లలో నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి గాజర్ల అశోక్, రామ్ నర్సింహారెడ్డి, సంపత్ రావు చిట్యాల మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ ఎండి రఫీ, కాంగ్రెస్ రాష్ట్ర , జిల్లా, మండల నాయకులు తిరుపతి, కిష్టయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

రూ.70.12 లక్షల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

ఆదిలాబాద్, ఆగష్టు 8: రూ.70 లక్షల 12వేల 676ల చెక్కులను103 లబ్ధిదారులకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పంపిణీ చేశారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశం హాల్లో గురువారం 61 మంది ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, 42 మంది ఆసుపత్రిలో చికిత్స పొందిన లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సి.రాజమనోహర్ రెడ్డి, ఎంపీడీఓ తాగూర్ శశికళ, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీఖాన్, మేకల మాణిక్యం, సీనియర్ నేతలు మిక్కిలినేని రాజశేఖర్, గుర్రం మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, సయ్యద్ ఫసిఉల్లా, డి.లక్ష్మీనారాయణ, దాముక కరుణాకర్, ముత్యం సతీష్, కంప సుందర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి..

ఆదిలాబాద్:, ఆగష్టు 8: ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావులు అన్నారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12, 23 వార్డుల్లో గల ఇందిరమ్మ కాలనీలో గురువారం స్వచ్ఛధనం–పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు విరివిగా నాటితే పచ్చదనం పెరిగి భవిష్యత్తు తరాలు బాగుంటాయని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ప్రత్యేక అధికారి, డీఆర్ డీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కిషన్, మున్సిపల్ చైర్మన్ వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత, కమిషనర్ చిట్యాల సతీష్, స్థానిక కౌన్సిలర్లు అగల్ డ్యూటీ రాజు, సంధ్యారాణి, మెప్మా టీఎంసీ నాగరాజు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

రాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు.

–వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హన్మకొండ,ఆగష్టు 8: : (నేట నిజం ప్రతినిధి)కాలేజీల్లో విద్యార్థులు రాగింగ్ లాంటి విష సంస్కృతికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.నూతనముగా ఉన్నత విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ కళాశాలలో రాగింగ్ భూతాన్ని కట్టడి చేయాలనే లక్ష్యంతో రాగింగ్ పై విద్యార్థులు అవగాహన కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ఓ ప్రకటన చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాపస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కళాశాల విద్యార్థుల మధ్య స్నేహపూ రిత వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అనికాకుండా సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ జూనియర్లకు మార్గ దర్శకంగా ఉండాలన్నారు.ర్యాగింగ్ అనేది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవ ర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాద ని.ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు, ఇలాంటి చర్యలకు పాల్పడి విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే కళాశాల యాజమాన్యం తో పాటు అధ్యాపకులు తరచూ కొత్తగా చేరిన విద్యార్థులతో సంప్రదిస్తూ వారిలో ర్యాగింగ్ మహమ్మారిని వ్యతిరేకించే విధంగా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించాలి.ఎవరైనా కళాశాలల్లో ర్యాగింగ్ కు పాల్పడుతున్నట్లుగాని, ర్యాగింగ్ గురివుతున్నట్లుగా విద్యార్థులు మౌనంగా ఉండకుండా తక్షణమే డయల్ 100 నంబర్ సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.

బైక్ అదుపుతప్పి.. యువకుడు మృతి..

మహబూబ్‌నగర్, ఆగష్టు 8: ఆస్పత్రికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అదుపుతప్పి కిందపడడంతో యువకుడు మృతి చెందగా, మృతుని చిన్నమ్మకు తీవ్ర గాయాలైన ఘటన నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల పరిధిలోని తిప్రాస్ పల్లి సమీపంలో ఇవాళ చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి? ఊట్కూర్ మండల పరిధిలోని యర్గట్ పల్లి గ్రామానికి చెందిన చాపలి అభిషేక్ (18) తన చిన్నమ్మను పాముకాటు చికిత్స నిమిత్తం నారాయణపేట ఆస్పత్రికి ద్విచక్ర వాహనంపై తీసుకెళుతున్నాడు. ఊట్కూర్ మండల పరిధిలోని తిప్రాస్ పల్లి, సింగారం గ్రామ సమీపంలో రహదారిపై ఎద్దులు రావడంతో వాటిని తప్పించే క్రమంలో బైక్ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అభిషేక్ తలకు తీవ్ర గాయం కావడంతో రక్తపు మడుగులోనే మృతిచెందాడు. అటువైపు వెళుతున్న వారు గమనించి పోలీసులకు సమాచార

ఆనాటి హీరోలు అడవులను కాపాడితే ఈనాటి హీరోలు నరికేస్తున్నారు..

బెంగళూరు,ఆగష్టు 8: ఒకప్పటి హీరోలు అడవులను కాపాడేవారిగా నటించి మెప్పిస్తే ఇప్పటి హీరోలు ఆ ఆడవులను నరికే వారిగా నటిస్తున్నారంటూ వ్యాఖ్యానించారు పవర్ స్టార్, ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బెంగుళూరు పర్యటనలో ఉన్న ఆయన నేడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్యను కలిశారు..అనంతరం ఆ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి ఖండ్రే భేటి అయ్యారు.. దీనికి ముందు అక్కడి మీడియాతో మాట్లాడుతూ, నిమాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

ప్రస్తుతం వస్తున్న సినిమాల్లో అడవులను నరికివేస్తున్నారని అన్నారు. నాకు చాలా నచ్చింది ఏంటి అంటే దివంగత కన్నడ నటుడు రాజ్ కుమార్ నటించిన చిత్రం గంధడగుడి. ఈ సినిమా థీమ్ ఏంటి అంటే అడవులను కాపాడడం. నాకు కూడా ఇలాంటి సినిమాల్లో నటించాలా అనిపించేది. ఇంతకుముందు సినిమాల్లో హీరోలు అడవులని కాపాడేవారు. కానీ ఈరోజుల్లో గొడ్డళ్లు పట్టుకొని, స్మగ్లింగ్ చేయడం అడవులను నరికివేయడం హీరోయిజం అయిపోయింది. నేను ఆ పరిశ్రమలో ఉన్నానని అప్పుడప్పుడు బాధగా అనిపిస్తుంటుంది. ఇలాంటివి తగ్గి మళ్లీ అడవుల ప్రాముఖ్యత తెలిసేలా సినిమాలు రావాలని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు..

ఎర్రచందనం స్మగ్లింగ్ ను అరికడదాం ..

ఆ తర్వాత . కర్ణాటక అటవీ శాఖ మంత్రితో పవన్ కళ్యాణ్ సమావేశం అయ్యారు. ఎర్రచందనం అక్రమ రవాణా నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పవన్ చర్చలు జరిపారు. పొరుగు రాష్ట్రాల సహకారంతో ఎర్ర చందనం దొపిడీని అరికట్టేలా ఎర్ర చందనం స్మగ్లింగ్ కట్టడి కలిసి పని చేయాలని అటవీ శాఖ మంత్రిని కోరారు. అలాగే ఎపిలో ఏనుగుల సమస్యను పరిష్కరించేందుకు ఇక్కడ ట్రైన్డ్ ఏనుగులను పంపాలని కోరారు పవన్..

సమావేశం అనంతరం పవన్ కల్యాణ్ ను కర్నాటన మంత్రి సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

ప్రాణమున్నంత వరకు ప్రజా సేవ చేస్తా : ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్, ఆగస్టు 9 : జీవితంలో ఎలాంటి లోటు లేని తాను ప్రాణమున్నంతవరకు ప్రజా సేవ చేస్తానని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడిఅన్నారు. మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో గంగ పుత్ర సంఘం నూతన భవనాన్నిగురువారం ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేశానని, గ్రామ గ్రామాన రోడ్లు వేశానని తెలిపారు. రావల్‌కోల్ ఒకప్పుడు దుమ్ము ధూళి వెదజల్లే రోడ్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారని గుర్తు చేశారు.

మంత్రిగా ఉన్న సమయంలో గ్రామంలో సీసీ రోడ్డు వేయించి అభివృద్ధి పర్చామని అన్నారు. తన కంఠంలో ప్రాణమున్నంతవరకు ప్రజల సేవ చేస్తూనే ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ మహేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయాసంద్ యాదవ్, నాయకులు, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలపై ఫోరంకు ఫిర్యాదు చేస్తే తక్షణమే పరిష్కారం : చైర్మన్ రామకృష్ణ

ఆదిలాబాద్:, ఆగష్టు 8: విద్యుత్ సమస్యలపై ఫోరంకు ఫిర్యాదులు చేస్తే తక్షణమే పరిష్కరించనున్నట్లు నిజామాబాద్ -2 తెలంగాణ ఉత్తర విద్యుత్ సంస్థ సి.జి.ఆర్.ఎఫ్ చైర్మన్ ఎస్.రామకృష్ణ అన్నారు. మంచిర్యాల జిల్లామండల కేంద్రంలోని రైతు వేదికలో లక్షెట్టిపేట సబ్ డివిజన్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్)ను బుధవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా 28 మంది వినియోగదారులు తమ సమస్యలపై ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, విద్యుత్తు వినియోదాలకు మెరుగైన సేవలు అందించడానికి ఫోరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

విద్యుత్తు సమస్యలు ఉన్న వినియోగదారులు సమస్యను పోస్ట్ కార్డు,మెయిల్, వ్యక్తిగతంగా, వాట్సాప్ ద్వారా గాని పూర్తి వివరాలతో ఫిర్యాదు చేస్తే నిర్ణీత గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడకూడదని,అందుకే సమస్యల పరిష్కార వేదికలు నిర్వహిస్తున్నామని,పరిష్కార వేదికల ద్వారా సమస్యలన్నింటిని పరిష్కరించుకోవడానికి వీలవుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫోరం డైరెక్టర్లు ఎల్.కిషన్,ఎం.రాజగౌడ్, మంచిర్యాల ఎస్పీ శ్రవణ్ కుమార్,డిప్యూటీ ఈఈ కైసర్, లక్షెట్టిపేట ఏడిఈ ప్రభాకర్ రావు, ఎఎఓ యాదగిరి నరేందర్ రావు, స్థానిక సబ్ ఇంజనీర్ ఎన్. అజయ్ కుమార్,ఎఈఈలు ఖలీమ్, కొట్టి మల్లేష్,రాయనర్సు,గణేష్, స్థానిక ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలి:మంత్రి తుమ్మల

– సీఎం సభకు ముస్తాబు చేయండి

– ఇందిరమ్మ ఇళ్లకు స్థలాలు చూడండి

ఖమ్మం, ఆగష్టు 8: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాకు వచ్చిన హౌసింగ్ కమిషనర్, స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమం జిల్లా ప్రత్యేక అధికారి విపి గౌతమ్, జిల్లా కలెక్టర్ ముజుమిల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలు మర్యాపూర్వకంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావుని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను సంరక్షించడంతో పాటు ప్రభుత్వా ప్రజా అవసర కోసం వినియోగించాలని కోరారు. ఈ క్రమంలో ఖమ్మం నగరంతో పాటు రఘునాథపాలెం మండలంలోని ప్రభుత్వ భూములను సైతం అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. వీటికి సంబంధించిన వాటికి ఫెన్సింగ్ వేసి బందోబస్తు చేయాలన్నారు. గోళ్లపాడు ఛానెల్ పెండింగ్ పనులు నాణ్యత ప్రకారం పూర్తి చేయాలన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కును ఏకోటూరిజియం పార్కుగా చేయాలన్నారు. అదే విధంగా పార్క్ వెళ్లే రహదారి డబల్ రోడ్డు గా పనులు చేపట్టాలన్నారు.జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో ఖమ్మం నగరాన్ని సైతం సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. నగరంలోని ప్రధాన ప్రాంతాలు డివైడర్ల లో మొక్కలు వేయడంతో పాటు అందంగా తీర్చిదిద్దాలన్నారు. ఖమ్మంలో మరో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సైతం చూడాలని ఆదేశించారు. స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా అధికార యంత్రాంగం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేడిగడ్డకు తగ్గిన వరద..అవుట్‌ఫ్లో, ఇన్‌ఫ్లో 3,30,830 క్యూసెక్కులు

మహదేవపూర్/కాళేశ్వరం/ కన్నాయిగూడెం, ఆగస్టు 8 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్‌కువరద తగ్గుతోంది. గురువారం 3,30,830 క్యూసెక్కుల ప్రవాహం రాగా, మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రవాహం రివర్ బెడ్ నుంచి సముద్ర మట్టానికి 92.60 మీటర్ల ఎత్తులో ఉంది. అదేవిధంగా అన్నారం బరాజ్‌కు మానేరు, కాల్వల ద్వారా 4500 క్యూసెక్కుల నీరు వస్తుండగా, మొత్తం 66 గేట్లు ఎత్తి దిగువకు వదులుతున్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెంలోని సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి ప్రవాహం పెరుగుతోంది

గిరిజన దినోత్సవాన్ని జయప్రదం చేయండి

– ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కో-కన్వీనర్ బానోతు బద్రు నాయక్

ఖమ్మం, ఆగష్టు 8: (నేటినిజం ప్రతినిధి): జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో వీరనారి మణుల ఆశయసాధన సమితి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకుని తలపెట్టిన జెండా ఆవిష్కరణ, ప్రదర్శన, సదస్సు కార్యక్రమాలకు జయప్రదం చేయాల్సిందిగా గురువారం ఒక ప్రకటనలో సమితి జిల్లాఅధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ షేక్ నజిమా, కో-కన్వీనర్ బానోతు బద్రు నాయక్ పిలుపునిచ్చారు.గురువారం ఉదయం 10గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో గల పూలే చౌక్ ప్రాంతంలో జెండా ఆవిష్కరణ, గిరిజన మహానుభావుల సంస్మరణ, నివాళి అనంతరం సదస్సు జరిగే హోటల్ శ్రీధర్ కాన్వరెన్స్ హాలు వరకు ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రదర్శనలో గిరిజన లంబాడి సంప్రదాయ, సంస్కృతి ప్రతిబింబించే దుస్తుల అలంకరణతో, కోమలి బాయి నేతృత్వంలో ముఖ్య ప్రదర్శన కూడా ఉంటుందని ప్రకటించారు. గురువారం 9వ తేదీన ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే సదస్సులో పలువురు వివిధ రంగాలకు చెందిన మేధావులు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. జెండా ఆవిష్కరణ, నివాళి, సదస్సు కార్యక్రమాలలో గిరిజనులు, గిరిజ నేతరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి- కలెక్టర్ కోయ శ్రీహర్ష

కరీంనగర్, ఆగష్టు 8: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.

గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని చీకురాయి రోడ్డు వద్ద ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్, ఆరోగ్య మహిళా కార్యక్రమం అమలు, వైద్య పరీక్షల నిర్వహణ, రిఫరల్ కేసులు, అవుట్ పేషంట్ వంటి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మాట్లాడుతూ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రిఫర్ చేసిన కేసులను ఫాలో అప్ చేయాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద వచ్చే మహిళలకు అవసరమైన అన్ని పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు.

ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ మహిళల ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్ 100శాతం పూర్తి చేయాలన్నారు. ఔట్ పేషంట్ రోగులకు అవసరమైన వైద్య పరీక్షలను తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట వైద్య అధికారి డాక్టర్ స్వప్న, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ భద్రతా వాతావరణం మారిపోయింది : సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్

న్యూఢిల్లీ, ఆగష్టు 8: ప్రపంచమంతా గందరగోళంలో ఉందని.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అత్యంత హింసాత్మక దశ అని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (అఆూ) జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడించారు. ఢిల్లీలో భారత వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య (ఫిక్కీ) ఆధ్వర్యంలో సైనిక మందుగుండు సామగ్రిపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రపంచ భౌగోలిక రాజకీయ వాతావరణం మారుతున్న స్థితిలో ఉందన్నారు. రెండు యుద్ధాల కారణంగా ప్రపంచ భద్రతా వాతావరణం మారిపోయిందన్నారు. మనం చుట్టూ చూసిన సమయంలో ప్రపంచం కల్లోలం ఉందని కనిపిస్తుందన్నారు. లిబియా, సిరియా, యెమెన్, అర్మేనియాలో యుద్ధాలు కొంతకాలంగా శాంతించిందన్నారు. కానీ, శాశ్వత శాంతి ఇప్పటికీ అస్పష్టంగా ఉందన్నారు. మయన్మార్, సూడాన్, కాంగోలో విభేదాలు ఉన్నాయన్నారు.

ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న హింసాకాండ రక్షణ సామాగ్రితో సహా ప్రపంచ సరఫరా గొలుసులను ప్రభావితం చేసింది. ఈ పరిణామం భారత్‌కు కూడా ఒక అవకాశమన్నారు. బంగ్లాదేశ్‌లో ఇటీవలి రాజకీయ సంక్షోభం నేపథ్యంలో భారతదేశ సరిహద్దు పరిస్థితులపై స్పందించారు. భారతదేశానికి భద్రతా సవాళ్లు ఉన్నాయని.. జమ్మూ కశ్మీర్‌లో పాక్.. చైనాతో చాలాకాలంగా కొనసాగుతున్న సరిహద్దు వివాదం ఇప్పటికీ కొలిక్కి రాలేదన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. దాంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో పాటు దేశాన్ని విడిచి వదిలివెళ్లాల్సి వచ్చింది. వేలాది మంది నిరసనకారులు ఆవెనివాసంలోకి చొరబడి ధ్వంసం చేశారు. పార్టీ కార్యాలయాలకు సైతం నిప్పుపెట్టి సంబరాలు చేసుకున్నారు. నోబెల్ పురస్కారం గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానున్నది.

ఏపీకి 8 కుంకి ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక అంగీకారం : డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

అమరావతి, ఆగష్టు 8: ఏపీ సరిహద్దుల్లో ఏనుగుల బీభత్సం సమస్యను పరిష్కరించేందుకు కర్ణాటక ప్రభుత్వం ఏపీకి 8 కుంకి ఏనుగులు ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కర్ణాటక సీఎం, అటవిశాఖ అధికారులతో గురువారం జరిపిన సమావేశంలో భేటీ అంశాలను వివరించారు.

గురువారం ప్రత్యేక విమానంలో పవన్‌కల్యాణ్ బెంగళూరుకు చేరుకోగా అక్కడి అటవీశాఖ మంత్రి, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కర్ణాటక సీఎం సిద్దరామయ్యతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎంను పవన్ శాలువాతో సన్మానించారు. అనంతరం అధికారులతో చర్చల తరువాత చర్చల వివరాలను పవన్‌కల్యాణ్ మీడియాకు వివరించారు .

మొత్తం ఏడు అంశాలపై చర్చించినట్లు డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. కర్ణాటక, ఏపీ సరిహద్దుల్లో ఏనుగుల సమస్య తీవ్రంగా ఉందని, ఇరు రాష్ట్రాల సమన్వయంతో ఏనుగుల దాడిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామని తెలిపారు. ఏనుగుల సమస్య పరిష్కరించేందుకు 8 కుంకి ఏనుగులను ఏపీకి ఇచ్చేందుకు కర్ణాటక ఒప్పుకోవడం సంతోషమని పేర్కొన్నారు.

అటవీ సంపద రక్షణకు ఐటీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ఎర్రచంద్రనం అక్రమ రవాణాను అరికట్టాలని, వన్యప్రాణుల స్మగ్లింగ్ చేసే వారిని కట్టడి చేయాలని నిర్ణయించామని తెలిపారు. సుమారు రూ. 140 కోట్ల విలువ గల ఎర్రచందనాన్ని పట్టుకున్న కర్ణాటక అటవీ అధికారులను అభినందించారు. శ్రీశైలం , తిరుపతి క్షేత్రాలకు వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ ప్రకటించారు.

ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, ఆగష్టు 8: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా వైరాలో 15వ తేదీ నాడు జరగబోయే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బారీ బహిరంగ సభ స్థలాన్ని, పనులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులు, ముఖ్య నాయకులతో కలసి పరిశీలించి సూచనలు, సలహాలు చేసి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, వైరా నియోజకవర్గ ఆత్మ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా పాల్గొన్నారు.

ఎస్‌బీఐ చైర్మన్‌గా తెలంగాణ బిడ్డ ఎంపిక కావడం హర్షణీయం : వినోద్ కుమార్

హైదరాబాద్, ఆగష్టు 8: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 27వ చైర్మన్‌గా తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల జిల్లా పెద్దపోతులపాడు గ్రామానికి చెందిన చల్ల శ్రీనివాసులు శెట్టి నియామకం కావడం పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. చల్ల శ్రీనివాసులు శెట్టి ఒక మారుమూల గ్రామంలో జన్మించి, ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం విద్యనభ్యసించి, ఇప్పుడు ఎస్‌బీఐ చైర్మన్‌గా నియామకం అయ్యే స్థాయికి ఎదగడం గొప్ప పరిణామమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రీవెరిఫికేషన్ ద్వారా 73 లక్షల మొబైల్ కనెక్షన్లను రద్దు

న్యూఢిల్లీ ఆగస్ట్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: టెలికామ్ కంపెనీలు రీవెరిఫికేషన్ ద్వారా 73 లక్షల మొబైల్ కనెక్షన్లను రద్దుచేసినట్లు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం లోక్ సభలో తెలిపారు. నకిలీ ఐడీలు లేదా అడ్రస్‌లతో తప్పుడు కనెక్షన్లను పొందిన వారిని గుర్తించేందుకు ఓ వ్యవస్థను రూపొందించారు." ఇప్పటి వరకు 81 లక్షల అనుమానిత మొబైళ్లను 'డాట్' గుర్తించింది. వాటిలో 73 లక్షల మొబైల్ కనెక్షన్లను రీవెరిఫికేషన్ లో గుర్తించి రద్దు చేశాం" అని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లోక్ సభలో లిఖితపూర్వక సమాధానం ద్వారా తెలిపారు. నిర్ణీత పరిమితిని మించి కనెక్షన్లు ఉన్నవారిని కూడా గుర్తించి డిస్ కనెక్ట్ చేశారు. ఇలా 16 లక్షల మంది ఈ నిర్ణీత పరిమితిలోకి వచ్చారు.

నాగభైరవ పురస్కార ప్రదానోత్సవం - 2024

వేదిక : మల్లయ్య లింగం భవన్, సి.పి.ఐ. ఆఫీసు, ఒంగోలు

సమయం : 18-8-2024 (ఆదివారం) ఉదయం 10 గం.లకు

కార్యక్రమ వివరాలు

క్షులు : 'భాషావిభూషణ' డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ

ఖ్య అతిథి : శ్రీ గుత్తికొండ సుబ్బారావు
అధ్యక్షులు, కృష్ణా జిల్లా రచయితల సంఘం

భైరవ సాహిత్య సేవ : డాక్టర్ నూనె అంకమ్మరావు

య అతిథులు : శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు
శ్రీమతి తేళ్ల అరుణ
డాక్టర్ జేక్కంపూడి సీతారామారావు
శ్రీ కుర్రా ప్రసాద్‌బాబు

నాగభైరవ సాహిత్య పురస్కారం - 2024

మ బహుమతి : రూ. 10,000/-
'పూలపూల వాన' - శ్రీ ఏనుగు నరసింహారెడ్డి, హైదరాబాద్

త : గుళ్ళపల్లి సుబ్బారావు సేవాసంస్థ, గుంటూరు

య బహుమతి : రూ. 5,000/-
'మణిపూసలు' - డాక్టర్ పూటుకూరి వరప్రసాద్, ఏలూరు

తలు : శ్రీమతి చుండి బేబి సుజాత కుటుంబ సభ్యులు

త్య పురస్కార గ్రంథ సమీక్ష : డా॥ బీరం సుందరరావు

నాగభైరవ కళా పురస్కారం - 2024 - రూ.10,000/-

స్కార స్వీకర్త : శ్రీ వై. కృష్ణేశ్వరరావు
నాటక, సినీ రచయిత, నటుడు, దర్శకుడు

స్కార ప్రదాతలు : డా॥ కందిమళ్ళ & శ్రీమతి చుండి బేబి సుజాత

య కర్త : డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు

నాగభైరవ ఆత్మీయ పురస్కారం - 2024

స్కార స్వీకర్త : డాక్టర్ బీరం సుందరరావు

య కర్త : 'సరస్వతీపుత్ర' డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు

నిర్వహణ : శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి
ఉపాధ్యక్షురాలు, నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం

అందరూ ఆహ్వానితులే

నిర్వహణ : నాగభైరవ సాహిత్య పీఠం - ఒంగోలు

శ్రీ వైష్ణవి ఆర్ట్ థియేటర్స్
హైదరాబాద్.

ఆధ్వర్యంలో
కృష్ణాష్టమి సందర్భంగా
నందనందన గోపాల
సంగీత నృత్య నీరాజనం

తేది: 25-08-2024 ఆదివారం
వేదిక: తెలంగాణ సారస్వత పరిషత్, బొగ్గులకుంట, ఆబిడ్స్, హైదరాబాద్

వాద్య సంగీతం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం, భక్తి సంగీతం,
కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్రనాట్యం, లేలితి, జానపదం
సంగీత నృత్య గురువులకు, కళాకారులకు ఆహ్వానం

సోలో, డ్యూయెట్,
గ్రూప్ డ్యాన్స్ లకు అవకాశం కలదు.

రిజిస్ట్రేషన్ కొరకు చివరి తేది: 18-08-2024
సెల్ : 99089 22215

బాధిత మహిళలకు,చిన్న పిల్లలకు భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు అందించాలి

-భరోసా సెంటర్ కల్పిస్తున్న సేవలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 8: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణ కేంద్రంలోని భరోసా సెంటర్ ని శుక్రవారం --జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించి, లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు, సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. భరోసా సెంటర్ అందిస్తున్న సేవలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూలైంగిక దాడులకు గురైన బాధితులకు సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత భరోసా కేంద్రం పై ఉందని, లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలను అందించాలని, జిల్లాలో ఎక్కడైనా పోక్సో, అత్యాచారం కేసులు జరగగానే సంబంధిత బాధితులను నేరుగా భరోసా సెంటర్ కు సంబంధిత అధికారులు తీసుకొని రాగానే చట్ట ప్రకారం వారికి అందించవలసిన సూచనలు, సలహాలు తక్షణమే అందించాలని భరోసా సిబ్బందికి సూచించారు. పోక్సో, అత్యాచార కేసుల్లో బాధితులకు త్వరగా కాంపెన్సేషన్ ఇప్పించడానికి వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు.

ఎస్పీ వెంట టౌన్ సిఐ కృష్ణ డిసిర్పీ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ జ్యోతి, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ శిల్ప, లీగల్ సపోర్ట్ పర్సన్ అనంత, సపోర్ట్ పర్సన్ స్వభావతి, మల్లీశ్వరి, ఏఎన్ఎం పవణిత ఉన్నారు.

లంచం తీసుకుంటూ సిబిఐకి చిక్కిన ఇడి అధికారి

ముంబై ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ముంబైకు చెందిన ఒక నగల వ్యాపారి నుంచి రూ. 20 లక్షల లంచం పుచ్చుకుంటున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) అసిస్టెంట్ డైరెక్టర్ ఒకరిని సిబిఐ గురువారం అరెస్టు చేసింది. ఆగస్టు 3, 4 తేదీలలో ఆ నగల వ్యాపారి ప్రాంగణాలలో ఇడి సోదాలు నిర్వహించింది. తనకు రూ. 25 లక్షల లంచం ఇవ్వకపోతే నగల వ్యాపారి కుమారుడిని అరెస్టు చేస్తానని ఇడి అసిస్టెంట్ డైరెక్టర్ సందీప్ సింగ్ యాదవ్ బెదిరించినట్లు సిబిఐ వెల్లడించింది. బేరసారాలు జరపగా రూ. 20 లక్షలకు వారి మధ్య ఒప్పందం కుదిరిందని సిబిఐ అధికారులు తెలిపారు. సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్(సిబిడిటి) నుంచి ఇడిలో చేరిన యాదవ్‌ను లంచం తీసుకుంటుండగా ప్రత్యక్షంగా పట్టుకున్నట్లు అధికారులు చెప్పారు.

బంగ్లాదేశ్ హింసాకాండ, అల్లర్లలో 232 మంది హత్య

న్యూ డిల్లీ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్):షేక్ హసీనా ప్రభుత్వ పతనానంతరం సోమవారం నుంచి దేశవ్యాప్తంగా జరుగుతున్న హింసాకాండ, అల్లర్లలో 232 మంది హత్యకు గురైనట్లు గురువారం పత్రికా వార్తలు తెలిపాయి. జులై రెండవ వారంలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ప్రారంభమైన నిరసనలలో మరణించిన వారితో కలుపుకుంటే ఇప్పటి వరకు 560 మంది పౌరులు మరణించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో ప్రధాని పదవికి రాజీనామా చేసి షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయారు. బుధవారం 21 మంది హత్యకు గురికాగా మంగళవారం 232 మంది మరణించారు. మంగళవారం కషింపూర్ హైసెక్యూరిటీ కారాగారం నుంచి 209 మంది ఖైదీలు పరారయ్యారు.పారి పోతున్న ఖైదీలను పట్టుకునే క్రమంలో కారాగార భద్రతా సిబ్బంది జరిపిన కాల్పులలో ముగ్గురు తీవ్రవాదులతోసహా ఆరుగురు మరణించారు. భద్రతా సిబ్బందిపై దాడులు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో విధులలో చేరడానికి పోలీసులు నిరాకరిస్తున్నారు. దీంతో పోలీసు సిబ్బంది విధులలో చేరేందుకు వీలుగా ప్రజలు సహకరించాలని పోలీసు ప్రధాన కార్యాలయం విజ్ఞప్తి చేసింది. గత మూడు రోజులుగా రోడ్లపై ట్రాఫిక్ పోలీసులు ఎవరూ కనిపించడం లేదు. దీంతో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తామే ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. ఇలా ఉండగా దేశం విడిచి పారిపోవడానికి ప్రయత్నించిన ఆవామీ లీగ్‌కు చెందిన ఇద్దరు నాయకులను చువదంగలోని దర్శన ఐసిపి చెక్ పోస్టు వద్ద బార్డర్ గార్డ్ బంగ్లాదేశ్(సిసిబి) బుధవారం అదుపులోకి తీసుకుంది. భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన వారిద్దరినీ అదుపులోకి తీసుకున్న ప్రశ్నిస్తున్నారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థి హెచ్‌సిఏ టోర్నమెంట్లకు ఎంపిక

కరీంనగర్, ఆగష్టు 8: (నేటినిజం ప్రతినిధి) ప్రపంచ క్రీడల్లో క్రికెట్కు ప్రత్యేక స్థానం ఉన్నదని, చాలా మంది క్రికెట్ ఆడటానికి ఆసక్తి చూపుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా?వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థి హెచ్సిఎ క్రికెట్ టోర్నమెంట్సు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ క్రికెట్ సంఘం వారు పలు టోర్నమెంట్ల నిర్వహణ చూడడమే కాకుండా వారిని సరైన పద్ధతిలో అమలుపర్చేలా సలు నియమనిభందనలు తెలుపుతోందని చెప్పారు. మన దేశంలో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ) వారు ఆదేశించిన ప్రకారు నర్దేశించిన సమయంలో ఆడాలని, ఆటగాళ్ల ప్రదర్శన మెరుగుపర్చుకోవాలని సూచించారు. పాఠశాల స్థాయిలో నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వారిని వివిధ స్థాయిలో నిర్వహించబడే పలు క్రీడా పోటీలకు ఎంపిక చేయడమే కాకుండా కావల్సిన సమయంతో పాటు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని చెప్పారు.

ఇటీవల కాలంలో జిల్లా కేంద్రంలో కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందిన ఎ. అశ్వత్ రావు, 8వ తరగతి, జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడమే కాకుండా హెచ్సిఎ వారు నిర్వహింపబడే పలు టోర్నమెంట్సు ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమని, అభినందనీయమైన తెలిపారు.ఎంపికవడం పట్ల విజేతకు పుష్పగుచ్చాన్ని అందజేసి లీగ్ పోటీల్లోను ఘనవిజయాలు నమోదు చేసి మరిన్ని దశలకు ఎంపికను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రమంగా పుంజుకుంటున్న ఐటీ సంస్థలు

న్యూ డిల్లీ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఐటీ సంస్థలు మాంద్యం ప్రభావం నుంచి క్రమంగా పుంజుకుంటున్నాయి. తమ అవసరాలకు అనుగుణంగా కొత్త నియామకాల ప్రక్రియ వేగవంతం చేస్తున్నాయి. వచ్చే ఏడాది లోపు 8.5 శాతం 'ఐటీ కొలువు'ల నియామకాలు పెరుగుతాయని గ్లోబల్ జాబ్ మ్యాచింగ్ అండ్ ప్లాట్ ఫామ్ 'రిక్రూట్ హోల్డింగ్స్' అనుబంధ సంస్థ ఇండీడ్ ఇండియా పేర్కొంది. ఐటీ కంపెనీల్లో 70 శాతం సాఫ్ట్ వేర్ రోల్స్ నిర్వహణకు అవసరం అని ఆ నివేదిక సారాంశం. సరికొత్తగా దూసుకొచ్చిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ టూల్స్ అడాప్షన్ వైపు శరవేగంగా దూసుకెళ్తున్నాయి. స్పెషలైజ్డ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యం పెరుగుతోందని ఇండీడ్ ఇండియా పేర్కొంది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న సాఫ్ట్ వేర్ టూల్స్‌లో కొత్త ఫీచర్లు, టెక్నాలజికల్ అడ్వాన్స్‌మెంట్స్ కోసం వృత్తి నిపుణులకు డిమాండ్ నికరంగా కొనసాగుతున్నది. 'అప్లికేషన్ డెవలపర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, ఫుల్ స్టాక్ డెవలపర్, సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, పీహెచ్‌పీ డెవలపర్‌ల నియామకాలు ఐటీ కంపెనీలు చురుగ్గా సాగిస్తున్నాయి. వీటిపాటు నెట్ డెవలపర్లు, సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్స్, డెవ్ ఆప్స్ ఇంజనీర్లు, డేటా ఇంజినీర్లు, ఫ్రంట్ ఎండ్ డెవలపర్లకూ గిరాకీ పెరుగుతున్నది. 'ఐటీ రంగం నిరంతరం భారీ ఉద్యోగాల కల్పనకు వవర్ హౌజ్. కానీ ఇటీవలి మాంద్యం ప్రభావంతో నియామకాలు తగ్గాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి, ఆర్థిక సమస్యలను దృష్టిలో పెట్టుకుని కంపెనీలు ఆచితూచి స్పందిస్తున్నాయి. ఐటీ కంపెనీలు నియామకాలు చేపడతున్నాయి. సాఫ్ట్ వేర్ అండ్ టెక్నాలజీ రోల్స్ నిర్వహణకు కొత్తగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను (జీసీసీ) ఏర్పాటు చేస్తాయని అంచనా వేస్తున్నారు' ఇండీడ్ ఇండియా సేల్స్ హెడ్ శశి కుమార్ తెలిపారు.

పచ్చదనం కోసం ప్రతి ఒకరం పాటుపడుదాం

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 8: (నేటినిజం ప్రతినిధి): పచ్చదనం కోసం ప్రతి ఒక్కరం పాటు పాటు పడతామని ఏఎస్ఎం సౌజన్య, వార్డ్ ఆఫీసర్ లావణ్య అన్నారు మున్సిపల్ 8,9వ వార్డు వార్డు ప్రజలను కోరారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం సందర్భంగా అవార్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కోసం అందరం కలిసికట్టుగా కృషిచేసి వార్డును స్వచ్ఛ దననీగా, పచ్చదనంగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. వర్షాకాలం సీజన్ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి కుండీలు, టైర్లు, కొబ్బరి బోండాలు, కూలర్లు, ఇతర నీరు నిల్వ ఉండే వస్తువులను శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ జ్యోతిలత, ఆర్ సి మహేశ్వరి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మొన్న మేడిగడ్డ, నేడు సుంకిశా.. ఆ పాపం బి ఆర్ ఎస్ దే - ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్, ఆగష్టు 8: మేడిగడ్డ ప్రాజెక్టుతో పాటు సుంకిశాల పాపం బీఆర్ఎస్‌దేనని తెలంగాణ ఉప: ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆ నెపం వేరొకరి మీద వేయడం దారుణమని మండిపడ్డారు.

బీఆర్ఎస్ హయాం నాటి ప్రాజెక్టు డిజైన్లు లోపభూయిష్టంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. నాసిరకమైన కట్టడం, డిజైన్ లోపం కారణంగానే 2021లో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిందని తెలిపారు.కూలే గోడలు కట్టించి మరొకరిపై బురద జల్లేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు .

తమ తప్పిదాలు, పాపాలను మరొకరిపై రుద్దేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. 2021లో చేపట్టిన సుంకిశాల ప్రాజెక్టు గోడ కూలిందని, సాగర్‌లో నీళ్లు వచ్చినందునే గోడ కూలిందని ఆరోపిస్తున్నారని భట్టి తెలిపారు.

బీఆర్ఎస్ హయాంలోనే సుంకిశాల ప్రాజెక్టు చేపట్టారని విక్రమార్క తెలిపారు. హైదరాబాద్‌లోని టీజీ ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో వర్షాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై డిప్యూటీ సీఎం : సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.సుంకిశాల ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలోనే చేపట్టారు. సాగర్‌లో నీళ్లు వచ్చినందునే గోడ కూలిందని ఆరోపిస్తున్నారు. నీళ్ల కోసమే కదా సాగర్ కట్టింది. గత ప్రభుత్వ ప్రాజెక్టు డిజైన్లు ఎంత లోపభూయిష్టంగా ఉన్నాయో దీని ద్వారా అర్థమవుతోందన్నారు .

మీ(బీఆర్ఎస్) కట్టడాలు, మీ పాలన ఏ రకంగా ఉందో స్పష్టంగా అర్థమవుతోంది. సుంకిశాల ప్రాజెక్టు మేం కట్టింది కాదు, మా హయాంలో చేపట్టిన ప్రాజెక్టు కాదు. మేడిగడ్డతో పాటు సుంకిశాల పాపం మీ(బీఆర్ఎస్)కే చెందుతుందని వ్యాఖ్యానించారు.

.తెలంగాణలో పెట్టుబడులకు కార్పొరేట్ పరిశ్రమలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా ఎదుగుతోందన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1912కు తెలపాలని భట్టి సూచించారు. వర్షాకాలం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించామని గుర్తు చేశారు. కంట్రోల్ రూమ్ ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తుందని చెప్పారు. మరోవైపు, పదోన్నతుల విషయంలో ఉద్యోగులతో చర్చించాలని ఆదేశించామని డిప్యూటీ సీఎం తెలిపారు.

బీసీల చేతుల్లోనే దేశ భవిష్యత్తు..

- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు - దాసు సురేశ్

న్యూ ఢిల్లీ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్):దేశంలో ఆర్థిక అసమానతలను పారద్రోలాలన్నా, అట్టడుగు వర్గాల జీవితాలను అభివృద్ధి మార్గంలోకి తేవాలన్నా దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించడం ఒక్కటే సర్వరోగ నివారిణి అని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ జంతర్మంతర్ మరియు ఢిల్లీ కాన్స్టిట్యూషన్ క్లబ్లో జరిగిన సమావేశాల్లో పలు సమావేశాల్లో పాల్గొని ఉద్ఘాటించారు..మండల్ నివేదికను మాజీ ప్రధాని వీపీ సింగ్ కృత నిశ్చయంతో అమలు చేయడంతోనే ఓబీసీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో 27% రిజర్వేషన్లు అమలవుతున్నాయని చెప్పారు.. చట్టాలు చేసే చట్టసభల్లో మాత్రం ఇప్పటికీ బీసీ రిజర్వేషన్లు ఊసే లేదని విచారం వ్యక్తం చేశారు.. ఎస్సీ రిజర్వేషన్లు బి ఎస్ టి రిజర్వేషన్లు తర్వాత తప్పక చేపట్టాల్సిన ఓబిసి రిజర్వేషన్లను పక్కనపెట్టి బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా మహిళా రిజర్వేషన్లను ముందుకు తెచ్చింది అన్నారు.. మహిళా రిజర్వేషన్లలో సబ్ కోట అమలు చేయాలని డిమాండ్ చేశారు..రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా బీసీల లెక్కలు తేలుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని తుంగలో తొక్కుతున్న వైనాన్ని తీవ్రంగా తప్పుబడ్డారు.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ 2018లో హోంశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ పార్లమెంటు సాక్షిగా 2021 జనగణనలో కులగణన చేస్తామని చెప్పిన విషయాన్ని,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో రాహుల్ గాంధీ అధికారానికి వస్తే కులగణన చేస్తామన్న విషయాన్ని సైతం ఈ సందర్భంగా దాసు సురేష్ గుర్తు చేశారు..దేశ సంపద అంతా ఒక శాతం సంపన్నుల చేతిలోకి వెళుతూ నేడు దేశవ్యాప్తంగా ఉన్న 273 మంది బిలీనియర్లలో కనీసం 10 మంది కూడా ఎస్సీ ఎస్టీ బీసీలు లేకపోవడం కొనసాగుతున్న ఆర్థిక అసమానతను స్పష్టంగా తెలియజేస్తుందన్నారు..ఈ పరిస్థితులు మారాలంటే వెంటనే కేంద్ర ప్రభుత్వం కులగణనను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా పరిగణించి వెంటనే దీనికి ఉద్యక్తులు కావాలని కోరారు..ప్రభుత్వం కులగణనను విస్మరిస్తే బంగ్లాదేశ్ లో జరిగిన పరిణామాలు ఇండియాలో సైతం పునరావృతం కాక తప్పదని తెలిపారు.. కులగణన పై దేశవ్యాప్తంగా ఒత్తిడి పెంచడానికి దేశవ్యాప్త విద్యార్థి సంఘాలను, ఉద్యోగ సంఘాలను, అన్ని ప్రాంతీయ పార్టీలను ఏకీకృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.. రాజకీయ అనివార్యత వల్లనే రాజకీయ పార్టీలు ప్రజల మాట వింటాయని బీసీల హక్కుల డిమాండ్ సాధన కోసం మండల్ దివస్ రోజున బీసీ నాయకులంతా ప్రతినభూనాలని ఆల్ ఇండియా ఓబిసి అసోసియేషన్ స్టూడెంట్స్ కాన్స్టిట్యూషన్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి ముఖ్య నాయకులు కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్ సీనియర్ జర్నలిస్టు దుర్గం శ్రీనివాస్ యువ నాయకులు కావలి రాజు ముదిరాజ్ ఎలగందుల మల్లేష్ నేత మహాలంక సేనాపతి తదితరులు పాల్గొన్నారు..

కాంగ్రెస్ పార్టీలో ఫాజుల్ నగర్ వాసుల చేరికలు

-ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

వేములవా, ఆగస్ట్ 8: వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలోని ముదిరాజ్, రజక,కుర్మా,రెడ్డి సంఘ సభ్యులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కష్టా సుఖల్లో పలు పంచుకొంటూ ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా పనిచేయాలన్నారు.

ప్రజలకు ప్రభుత్వనికి మధ్య వారధిగా ఉండాలని సూచించారు.ఇటీవల ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేశామన్నారు.

ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నామని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి మాకు అండగా నిలబడడానికి నేడు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికి సాదర స్వాగతం పలుకుతున్నానని పేర్కొన్నారు.

ఆనాడు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే మా ఫాజుల్ నగర్ ప్రాజెక్టు పూర్తయిందని, కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పలు అభివృద్ధి పలాలు అందుతాయని పలువురు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారన్నారు.

మీ విశ్వాసాన్ని వమ్ము చేయకుండా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని, ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు సందర్భంగా సమన్వయంతో పనిచేసిన ఫాజల్ నగర్ గ్రామ శాఖ వేములవాడ రూరల్ మండల శాఖ నాయకులను అభినందిస్తున్నానన్నారు.

నేటి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని, మీ బిడ్డగా ఉంటూ మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.

నూతన 'బిల్ట్ ఫర్ భారత్'

హైదరాబాద్, ఆగష్టు 8: వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ (వోల్వో సిఇ ఇండియా) ఈరోజు 'బిల్ట్ ఫర్ భారత్' 20-టన్నుల ఎక్స్‌కవేటర్ కొత్త ఈసీ 210ని ఆవిష్కరించింది. ఈ ఎక్స్‌కవేటర్ ను ప్రవేశపెట్టడంఅనేది దేశంలోని వినియోగదారుల అవసరాలకు ప్రత్యేకంగా రూపొందించబడిన వినూత్న, సాంకేతికంగా అధునాతన ఉత్పాదనలను అందించడానికి గాను వృద్ధి చెందుతున్న భారతీయ సీఈమార్కెట్ పట్ల కంపెనీకి గల పటిష్ఠ నిబద్ధతను బలోపేతం చేస్తుంది.

ఈసీ 210 ఎక్స్‌కవేటర్ అత్యుత్తమ వనితీరు, అసాధారణ ఇంధన సామర్థ్యాన్ని నిర్ధారించడానికి అనేక రకాల విశిష్టతలను కలిగి ఉంది. వోల్వో సిఇ ఇండియా అప్‌టైమ్ ఎక్స్‌పర్ట్స్ హెడ్ అనిర్బన్ బెనర్జీ పశ్చిమ రీజియన్ కు చెందిన ఇతర సీనియర్ నాయకుల సమక్షంలో ఈరోజు ఇక్కడ కొత్త ఎక్స్‌కవేటర్‌ను ఆవిష్కరించారు.ఈసీ 210 ఆవిష్కరణ లో భాగంగా, వోల్వో సీఈ "కరో జ్యా దా కి ఉమీద్" అనే కొత్త బ్రాండ్ ప్రచార కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ ప్రచార కార్యక్రమం, తన తాత్వికతను ప్రతిబింబించే చిత్రం ద్వారా, మరింత ఆశించడం, శ్రేష్ఠత కోసం ప్రయత్నించడం, పరిమితులను అధిగమించడం వంటి మానవ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది ఎక్కువ పనితీరు, ఎక్కువవిలువ, ఎక్కువసేవింగ్స్ మరి యు ఎక్కువఅప్ టైమ్ అనే 4 స్తంభాల క్రింద ఈసీ 210 యొక్క కీలక విలువ ప్రతిపాదనను చాటిచెబుతుంది."వోల్వో సీఈ వ్యూహాత్మక వృద్ధి ప్రణాళికలకు విశాఖపట్నం కీలక మార్కెట్‌ను సూచిస్తుంది. 150 యూనిట్ల మార్కెట్ పరిమాణం మరియు అద్ది సేవలు మరియు పోర్ట్ కార్యకలాపాలలో ము ఖ్యమైన వినియోగాలతో, విశాఖపట్నం ప్రత్యేక మౌలిక సదుపాయాల అవసరాలకు తగిన పరిష్కారాలను అందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది.

జాతీయ రహదారులకు ఇరువైపులా సర్వీసు రోడ్లు

- జిల్లా సరిహద్దుల వరకు నివేదికలు ఇవ్వాలన్న మంత్రి తుమ్మల

ఖమ్మం, ఆగష్టు 8: (నేటినిజం ప్రతినిధి): విజయవాడ-నాగపూర్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి ఇరువైపులా జిల్లా సరిహద్దుల వరకు రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా సర్వీసు రోడ్లు ఏర్పాటు చేసేందుకు అనరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ అధికారులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో అన్నారు. జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారుల అభివృద్ధిపై అధికారులతో గురువారం తన క్యాంప్ ఆఫీసులో రివ్యూ నిర్వహించారు. జాతీయ రహదారుల నిర్మాణాలు సాగుతున్నందున జిల్లా సరిహద్దుల వరకు సర్వీసు రోడ్లు నిర్మించే విధంగా సమగ్ర నివేదిక వెంటనే సిద్ధం చేసి అందిస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి సమర్పిస్తామన్నారు. అదేవిధంగా ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర ఎగ్జిట్, ఎంట్రీ పాయింట్లు, సర్వీస్ రోడ్లు కొరకు ప్రాజెక్టు డైరెక్టర్ నుంచి అనుమతి వచ్చిందన్నారు. ఖమ్మం పట్టణంలోకి ప్రవేశం కొరకు ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర ఎగ్జిట్, ఎంట్రీ పాయింట్లు, సర్వీస్ రోడ్లు అనుమతి వచ్చిందని వనులు ప్రారంభించనున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైరా నియోజకవర్గంలో పర్యటన ఉన్నందున ఖమ్మం-అశ్వారావుపేట రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చాలని సూచించారు. వైరా బ్రిడ్జి మరమ్మతులకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు.

ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఇన్స్పెక్టర్ రాజేష్ కుటుంబానికి తోటి బ్యాచ్ ఇన్స్పెక్టర్లు 16 లక్షల 80 వేల రూపాయల ఆర్థిక చేయూత

కరీంనగర్, ఆగష్ట 8: (నేటినిజం ప్రతినిధి) వరంగల్ ఆటోనగర్ కు చెందిన సైరి రాజేష్ (42) 2007 వ సంవత్సరంలో పోలీస్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ గా చేరారు. ఇన్స్పెక్టర్ గా పదోన్నతి కూడా పొందారు. అనారోగ్య కారణంగా గత ఫిబ్రవరి నెలలో మరణించారు. మృతుడికి భార్య రాధ ఒక కూతురు హాసిని 11, కొడుకు కార్తికేయ 8 వున్నారు. మరణించిన తన స్నేహితుడి కుటుంబానికి తోటి బ్యాచ్ ఇన్స్పెక్టర్లు అందరూ కలిసి తమవంతుగా మొత్తం 16 లక్షల 80 వేల రూపా యల చేకూర్చి గురువారంనాడు ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి , రమేష్, శ్రీనివాస్ , ఎల్ ఎం డి ఇన్స్పెక్టర్ స్వామిలు, మృతుడి భార్య మరియు పిల్లలకు అందించారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas.
RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.